/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
03-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 214
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : చవితి సా.06.24 వరకు, నక్షత్రం: రేవతి, ఉ:06.24 వరకు, వర్జ్యం: ఉ.05.38-07.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.46-05.35 వరకు, రాహుకాలం: సా.04.52-06.25 వరకు



# జమిలి జట్టు సిద్ధం

కోవింద్ కమిటీలో సభ్యుల నియామకం

వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై కమిటీ ఏర్పాటు

ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు

అమిత్ షా, అధీర్ రంజన్, గులాంనబీలకు చోటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్ర ప్రభుత్వం శనివారం కమిటీ ఏర్పాటు చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, సీనియర్ రాజకీయ వేత్త గులాంనబీ ఆజాద్, ఎన్‌కే సింగ్, సుభాష్, హరీశ్ సాల్వే, సంజయ్ కొఠారిలు సభ్యులుగా వ్యవహరిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని అనుకుంటోంది. అందులో భాగంగానే ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది. లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది. 'ఒక దేశంఒకేసారి ఎన్నికలు' కోసం చట్టాన్ని తీసుకురావాలంటే శాసన పరిశీలన సంఘం ద్వారా సిఫారసులను పొందవలసి ఉంటుంది. అందుకు భిన్నంగా ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒరిస్సా, సిక్కిం శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరగవలసి ఉంది. ఛత్తీస్‌గఢ్, ..మిగతా 2లో



మిషన్ ఆదిత్య

మొన్న చంద్రుడు..

నేడు సూర్యుడు

# ఆదిత్య ఎల్-1 సక్సెస్

నిప్పులు చిమ్ముతూ నింగిలోకి.. దూసుకెళ్లిన ఆదిత్య ఎల్-1

విజయవంతంగా కక్ష్యలోకి ఆదిత్య

సూర్యుడి రహస్యాల గుట్టు విప్పనున్న ఇస్రో

ప్రపంచం కన్ను భారత్ వైపు

మిషన్ ఆదిత్య ప్రయోగానికి సుమారు రూ.378 కోట్లు


నిర్ణీత కక్ష్యలోకి చేరిందన్న ఇస్రో

అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు

ఆదిత్యుడి సౌరయానం మొదలైంది

ఇస్రో చైర్మన్ సోమనాథ్

పూర్తి వివరాలు.. 2లో



## శాస్త్రీయ కృషి కొనసాగుతుంది..

ఆదిత్య విజయంతో ప్రధాని హర్షం

శాస్త్రవేత్తలకు అభినందనల వెల్లువ

నింగిలోకి పయనమైన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం భానుడి భగభగల మాటున దాగున్న అనేక గూఢ అంశాల గుట్టును విప్పుతుంది... సూర్యుడి నుంచి వెలువడే విధ్వంసకర సౌర తుపాన్లు, ప్లాస్మా, జ్వాలల విస్ఫోటాల గురించి ఈ ఉపగ్రహం మరింత అవగాహన కల్పిస్తుంది.. రోదసీలోని ఉపగ్రహాలను, వ్యోమనౌకలను, సమర్థంగా రక్షించుకోడానికి వీలు కలుగుతుంది..

\- శాస్త్రవేత్తలు





## సెంచరీ కొట్టిన రోవర్

స్లీపింగ్ మోడ్‌లోకి.. ల్యాండర్, రోవర్

చివరి దశకు చేరిన చంద్రయాన్-3..

100 మీటర్లు తిరిగిన ప్రజ్ఞాన్

చంద్రునిపై ప్రజ్ఞాన్ రోవర్ అసైన్‌మెంట్ పూర్తి

చంద్రయాన్ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం : ఇస్రో

ఇక విక్రమ్ విశ్రామం, ప్రజ్ఞాన్ నిద్ర

ఇస్రో చైర్మన్ సోమనాథ్

- చంద్రునిపై సూర్యకాంతి క్షీణిస్తుండటం వల్ల విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ రెండింటినీ స్లీప్ మోడ్‌లో ఉంచడానికి ఇస్రో సిద్ధమవుతోంది.
- అంతరిక్షం ఇప్పుడు గ్లోబల్ బిజినెస్‌గా మారిన దశలో చంద్రయాన్ 3 దశలో పరీక్షల ఫలితాలు భారతదేశానికి ఎంతగానో దోహదపడుతాయి.



## గిరిజనుల భూములపై కాంగ్రెస్ కన్ను

రాష్ట్రాన్ని అవినీతికి కోటగా మార్చారు

కేంద్రమంత్రి అమిత్ షా 2



## బీజేపీ ఆదివాసీలను అటవీవాసులుగా పిలుస్తోంది

బీజేపీ పని ప్రజలను విభజించడం, హింసను వ్యాప్తి చేయడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం : రాహుల్ 2

## మంచిమాట

ఆనందంలో, ఉన్నప్పుడు మీతో ఎవరున్నారని కాదు, మీరు బాధలో ఉన్నప్పుడు మీకు అండగా, ఎవరున్నారు అనేదే నిజమైన బంధం.

శుభోదయం

# చెల్లెలే హంతకురాలు



బాయ్‌ఫ్రెండ్‌తో కలసి అక్క హత్య

మతాంతర వివాహం వద్దన్నందుకు కక్ష

నగదు, బంగారు ఆభరణాలతో ఉడాయింపు

బృందాలుగా ఏర్పడి అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోరుట్ల దీప్తి మర్డర్ కేసులో ఐదుగురి అరెస్ట్,

ఏ1-గా చెల్లెలు చందన, ఏ-2గా ఉమర్ షేక్ సుల్తాన్

నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ భాస్కర్

**జగిత్యాల, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** సంచలనం రేపిన జగిత్యాల జిల్లా కోరుట్ల సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దీప్తి మృతి కేసులో మిస్టరీని పోలీసులు చేధించారు. దీప్తిది మర్డర్ గా తేల్చారు. అంతేకాదు దీప్తిని చంపింది ఆమె చెల్లెలు చందనే అని నిర్ధారించారు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ-1గా చందన (దీప్తి సొంత చెల్లి), ఏ-2గా ఉమర్ షేక్ సుల్తాన్ ..మిగతా 2లో

# తుమ్మలతో పొంగులేటి భేటీ

ఆసక్తికరంగా ఖమ్మం రాజకీయాలు

కాంగ్రెస్‌లోకి రావాలంటూ ఆహ్వానం

బీఆర్ఎస్ ఓటమి కోసం కలసి పనిచేద్దామని పిలుపు

ఆలోచించి నిర్ణయం తీసుకుంటానన్న తుమ్మల



**ఖమ్మం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవలే కాంగ్రెస్‌లోకి తుమ్మలను రేవంత్ తదితరులు ఆహ్వానించగా.. తాజాగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. వెళ్లి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆలింగనం చేసుకున్నారు. వీరిద్దరూ ఒక్కటి కాబోతున్నారు. తుమ్మల నివాసానికి పొంగులేటి వెళ్లారు. ఇప్పుడు ఇద్దరి ఉమ్మడి లక్ష్యం బీఆర్ఎస్ పార్టీని ఖమ్మం జిల్లాలో అంతం చేయడమే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే వారిద్దరూ భేటీ కాబోతున్నారు. ఇప్పటికే తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం జోరుగానే జరుగుతోంది. మాజీ ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల కోసం నిరంతరం పాటుపడే నాయకుడు తుమ్మల అని కొనియాడారు. కాంగ్రెస్ పక్షాన స్వాగతం పలుకుతున్నామని పొంగులేటి పేర్కొన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు.



## అట్టహాసంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ఆరంభం

ఖమ్మంలో సందడి చేసిన సినీనటి కృతిశెట్టి, జబర్దస్త్ టీమ్

సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండవ బ్రాంచ్ ప్రారంభం

భారీగా తరలివచ్చిన అభిమానులు

**ఖమ్మం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఖమ్మంలో అధునాతన హంగులతో సరికొత్తగా ..మిగతా 2లో

# డబుల్ సంబురం



డబుల్ ఇంజన్ సర్కార్‌లో డబులు ఇళ్లు ఉన్నాయా

పేదలకు ఇంతమంచి ఇళ్లు ఎక్కడైనా ఇచ్చారా

కొల్లూరులో ఇళ్ల పంపిణీలో మంత్రి హరీష్ రావు

మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో రెండు పడకగదుల ఇళ్ల ప్రారంభం

హైదరాబాద్ పరిసరాల్లో నిర్మించిన 11,700 ఇళ్లు లబ్ధిదారులకు పంపిణీ






**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్రంలోని కొంత మంది నాయకులు డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు.. అసలు డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. కొల్లూరులో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కొన్ని రాజకీయ పార్టీల జీవితమంతా ధర్నాలే అని ప్రతిపక్షాలను ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. పేద ప్రజలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ బీఆర్ఎస్ సర్కార్ మాత్రం పేదలను గుండెల్లో పెట్టి చూసుకుంటుందన్నారు. ఇవాళ ప్రతిపక్షాలు అనేక రకాల మాటలు చెప్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నాయి. మీరు ఆలోచించండి.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి కార్యక్రమం తెచ్చింది కేసీఆర్ కాదా..? కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బస్తీ దవఖానాల్లో పేద రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నాం. ఉచితంగా మంచినీళ్లు అందిస్తున్నాం. గత ప్రభుత్వాల హయాంలో నల్లా బిల్లు కట్టకపోతే తెల్లారేసరికి కనెక్షన్ కట్ చేసేవారు. కేసీఆర్ హయాంలో మంచినీళ్లు అందించాం. ధర్నాలు లేనే లేవు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు మాటలు చెప్పారు.. కానీ చేసి చూపించలేదు అని మంత్రి మండిపడ్డారు. ఇవాళ పనిచేసే వారెవరో, మాటలు చెప్పే వారెవరో దయచేసి ఆలోచించాలి. కొందరు ..మిగతా 2లో

## సెంచరీ కొట్టిన రోవర్

బెంగళూరు, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): చంద్రుడిపై ఇప్పుడు ప్రజ్ఞాన్ రోవర్ 100 నాటౌట్‌గా నిలిచింది. ఓ వైపు శనివారం ప్రతిష్టాత్మక ఆదిత్యా ఎల్ 1 ప్రయోగం విజయవంతం అయిన దశలో ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడారు. ఈ దశలోనే చంద్రయాన్ 3 ప్రయోగం సజావుగా ఉందని, ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై విజయవంతంగా 100 మీటర్ల దూరం తిరుగాడిందని తెలిపారు. చంద్రుడిపై కీలకమైన ప్రయోగాల దిశలో ఇది అత్యంత విశిష్టమైన ప్రక్రియ అయింది. రోవర్ ఇప్పుడు వంద మీటర్ల ప్రయాణం సాగించింది. ఇప్పటికీ అలుపు సొలుపు లేకుండా పనిచేస్తోందని ఇస్రో తరపున ట్వీటు వెలువరించారు. ప్రజ్ఞాన్ 100 అని సంబోధించారు. చంద్రుడి ఉపరితల ఫోటోలను ఎప్పటికప్పుడు రోవర్ పంపిస్తోంది. ఇక్కడ పలు రకాల ఖనిజాలు, మూలకాలు, ఆక్సిజన్ ఆనవాళ్లు ఉన్నాయని కూడా ఇప్పటివరకూ సాగించిన చంద్రయాన్ 3 అధ్యయనంలో వెల్లడైంది. ఇక హైడ్రోజన్ ఆనవాళ్లు కూడా కనుగొంటే చంద్రుడిపై మనిషి ఉండేందుకు వీలుంటుందని విశ్లేషిస్తున్నారు. పైగా అత్యంత విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అయితే ఇది భూగోళంలోని మానవాళి చరిత్రను మలుపు తిప్పుతుంది.

**ఇక విక్రమ్ విశ్రామం, ప్రజ్ఞాన్ నిద్ర : సోమనాథ్**

చంద్రుడిపై ఇప్పుడున్న పగటిపూట దశ ముగుస్తు ఉండటంతో ఇక రోవర్, ల్యాండర్లు నిద్రావస్థలోకి వెళ్లుతాయని ఈ ప్రక్రియ వచ్చే ఒక్కటి రెండు రోజులలో ఆరంభం అవుతుందని ఇస్రో ఛైర్మన్ శనివారం తెలిపారు. ఈ నెల 7వ తేదీ దరిదాపుల్లో చంద్రమండలం చీకటి దశకు చేరుకుంటుంది. ఇది 14 రోజుల పాటు ఉంటుంది. పగటిపూట కాంతితోనే ల్యాండర్ రోవర్లు పనిచేస్తూ ఉంటాయి. తరువాత ఇవి పనిచేయడం ఆగిపోతుంది. తరువాతి పగటి దశ వచ్చే వరకూ ఇవి పూర్తిగా అంతరించి పోకుండా ఉంటే తిరిగి వీటిని పగటిపూట కాంతితో పునరుజ్జీవం చేయించవచ్చు. దీనితో తిరిగి చంద్రుడిపై వీటి అన్వేషణలకు వీలేర్పడుతుందని ఇస్రో వర్గాలు ఆశిస్తున్నాయి. అంతరిక్షం ఇప్పుడు గ్లోబల్ బిజినెస్‌గా మారిన దశలో చంద్రయాన్ 3 దశలో పరీక్షల ఫలితాలు భారతదేశానికి ఎంతగానో దోహదపడుతాయి. ఈ దిశలో ఇప్పటివరకూ ల్యాండర్, రోవర్ పంపించిన సంకేతాలు, సమాచారం అత్యంత కీలకమైనదిగా భావించాల్సి ఉంటుందని ఇస్రో తెలిపింది.

# ఆదిత్య ఎల్-1 సక్సెస్



శ్రీహరికోట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): చంద్రయాన్3 విజయవంతం అయిన తరువాత సూర్యుడి దిశగా ఇస్రో ప్రయోగాలకు సిద్ధమైంది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) తాజాగా ప్రయోగానికి వేదికైంది. ఇందులో భాగంగా ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని తీసుకొని పీఎస్ఎల్వీ సీ-57 వాహకనౌక శనివారం నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది. ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్యుడి సౌరయానం మొదలైనట్లు వెల్లడించింది.. ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1(స్పేస్‌క్రాఫ్ట్ నిర్దేశిత కక్ష్యలోకి చేరుకున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు శనివారం ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే.

ఇస్రో అంచనాల ప్రకారమే ప్రయోగం సాగుతోంది. ఆదిత్య ఎల్-1 గమనాన్ని షార్ నుంచి శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఆదిత్య ఎల్-1 లాంచింగ్ విజయవంతమైనట్టు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు.

రాకెట్ నుంచి ఆదిత్య ఎల్1 విజయవంతంగా విడిపోయిందని, దానిని కక్షలోకి ప్రవేశ పెట్టినట్టు పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతమవడానికి సహకరించిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం చాలా ప్రత్యేకమైందని, 125 రోజుల పాటు ఈ ఉపగ్రహం ప్రయాణం చేస్తుందని, భూమి నుంచి సూర్యుడి దిశగా ఉన్న 'ఎల్-1'(లగ్రాంజ్) పాయింట్ను చేరుకోనుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. అంతరిక్షంలో లగ్రాంజ్ పాయింట్ అనేది పార్కింగ్ ఏరియాలాంటిది. ఆదిత్య ఎల్-1 ఇక్కడకు చేరుకున్న తరువాత సూర్యుడి దగ్గర జరిగే పరిణామాలను మనకు అందిస్తుంది. ఇలా సూర్యుడి చుట్టూ ఐదు లగ్రాంజ్ పాయింట్లు ఉన్నాయి.

అందులో ఎల్-1 వద్దకు ఆదిత్య ఉపగ్రహం చేరుకుని అక్కడ నుంచి సూర్యుడిని నిరంతరం పరిశీలిస్తుంది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ఈ ప్రదేశంలోకి భారత్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం ఇదే మొదటిసారి. ఈ ప్రదేశం నుంచి ఎలాంటి అవరోధాల్లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసే వీలుంది. ఇందులో 7 పరిశోధన పరికరాలు ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫోటో స్పియర్, క్రోమో స్పియర్ సహా వెలుపల ఉండే కరోనానూ అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి ఎన్నో అంశాలను శోధిస్తాయి.

వీటివల్ల సౌర తుపానుల నుంచి అంతరిక్షం లోని ఆస్తులను కాపాడుకోవడానికి వీలవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన మొత్తం 22 సూర్య ప్రయోగాల్లో నాసా 2018లో చేసిన పార్కర్ ప్రోబ్ ప్రయోగం అత్యంత వ్యయంతో కూడుకున్నది. దానికి ఏకంగా 12 వేల కోట్లు ఖర్చు కాగా, మన ఆదిత్య ఎల్-1 ప్రయోగానికి కేవలం రూ. 400 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. దీంతో సూర్యుడిపై అత్యంత చౌక ప్రయోగంగా ఆదిత్య ఎల్-1 నిలవనున్నది.

**ప్రయాణం ఇలా**

పీఎస్ఎల్వీ రాకెట్ మొదట ఆదిత్య ఎల్-1ను భూదిగువ కక్షలో ప్రవేశ పెడుతుంది. ఆ తర్వాత దీన్ని మరింత దీర్ఘవృత్తాకార కక్ష లోకి పంపుతారు. ఆదిత్య ఎల్-1 లోని రాకెట్లను ఇందుకు ఉపయోగిస్తారు. ఆ తర్వాత ఎల్-1 బిందువు వైపు ఆదిత్యను నడిపిస్తారు. ఈ క్రమంలో అది భూ గురుత్వాకర్షణ ప్రభావ ప్రాంతం (ఎస్వోఐ)ను దాటి వెళుతుంది. అనంతరం క్రూజ్ దశ ప్రారంభమౌతుంది. ఇలా నాలుగు నెలల ప్రయాణం తర్వాత ఉపగ్రహంఎల్1 బిందువును చేరుకుంటుంది. ఆదిత్య ఎల్1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. అందులోని ప్రధాన సాధనమైన విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనా గ్రాఫ్ (వీఈఎల్సీ) రోజుకు 1,440 చిత్రాలను పంపుతుంది. అంటే నిమిషానికి ఒక ఫోటో అన్నమాట. ఇది ఆదిత్య ఎల్1 లో సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైన సాధనం.. వీఈఎల్సీ బరువు 190 కిలోలు, అది ఐదేళ్ల పాటు సేవలు అందిస్తుంది. ఇంధన వినియోగ తీరును బట్టి అది మరింత ఎక్కువ కాలం పనిచేసే అవకాశం కూడా ఉంది.

**మరో ఆరు పరికరాలు**

సోలార్ అల్ట్రావయలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ ఇది సూర్యుడి లోని ఫొటోస్పియర్, క్రోమోస్పియర్ ప్రాంతాలను అతినీల లోహిత తరంగ దైర్ఘ్యంలో చిత్రీకరిస్తుంది. తద్వారా సౌర రేడియో ధార్మికతను కొలుస్తుంది. సోలార్లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (సొలెక్సెస్), హై ఎనర్జీ ఎల్1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ (హెచ్ఈ ఎల్1 ఓఎస్) ఈ రెండు సాధనాలూ సూర్యుడి నుంచి వచ్చే ఎక్స్‌రే జ్వాలలను అధ్యయనం చేస్తాయి. ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్పెరిమెంట్ (ఆస్పెక్స్), ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య (పాపా). ఈ రెండు పరికరాలు సౌర గాలులు, ఆవేశిత అయాన్లు, వాటిలో శక్తి విస్తరణ తీరును శోధిస్తాయి.

మ్యాగ్నెటో మీటర్.. ఎల్1 బిందువు వద్ద గ్రహాంతర అయస్కాంత క్షేత్రాలను పరిశీలిస్తుంది. చంద్రుడిపై చంద్రయాన్ 3 ని ల్యాండింగ్ చేసినట్టుగా ఆదిత్య ఎల్1ను కూడా సూర్యుడిపై ల్యాండ్ చేస్తారా అన్న సందేహాలు అందరి లోనూ నెలకొన్నాయి. అయితే గ్రహాల మాదిరిగా సూర్యుడి ఉపరితలం ఘన స్థితిలో ఉండదు. సూర్యుడు వాయుగోళం మాదిరిగా ఉంటాడు. దీంతో సూర్యుడి బయటి పొర కరోనాలోకి రాకెట్ ప్రవేశిస్తే సూర్యుడిపై దిగినట్టుగానే పరిగణిస్తారు.

**శాస్త్రవేత్తల సంబురాలు**

ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం కావడంతో షార్లో ఇస్రో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య ఎల్1 లాంచింగ్ విజయవంతమైందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆదిత్య ఎల్1 కోసం పనిచేసిన శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు చెప్పారు. ఆదిత్య ఎల్ 1 దాదాపు 125 రోజులు ప్రయాణించి.. ఎల్ 1 పాయింట్ను చేరుకుంటుందని.. ఆదిత్య ఎల్1కు ఆల్ ది బెస్ట్ చెప్పాలని అన్నారు. అటు ఆదిత్య ఎల్ 1 ప్రయోగం సక్సెస్ కావడంపై కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## శాస్త్రీయ కృషి కొనసాగుతుంది..

న్యూఢిల్లీ : శనివారం ఉదయం 11.50 గంటలకు ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో శావేత్తలకు అభినందనలు తెలిపారు. 'చంద్రయాన్-3 విజయం తర్వాత భారత్ తన రోదసి యాత్రను కొనసాగిస్తోంది. భారతదేశపు మొట్టమొదటి సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 విజయవంతంగా ప్రారంభించినందుకు శావేత్తలు, ఇంజనీర్లకు అభినందనలు. ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం విశ్వంపై మంచి అవగాహన పెంపొందిం చడానికి అవిశ్రాంతంగా శాస్త్రీయ ప్రయత్నాలు కొనసాగుతాయని మోడీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

కాగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఇస్రో శావేత్తలని అభినందించారు. ఈ సందర్భంగా 'భారతదేశపు మొట్టమొదటి సౌర మిషన్ అయిన ఆదిత్యఎల్1 ప్రయోగం భారతదేశ స్వదేశీ అంతరిక్ష కార్యక్రమాన్ని కొత్త పథంలోకి తీసుకెళ్లే ఒక మైలురాయి సాధన. ఇది అంతరిక్షం, ఖగోళ దగ్విషయాలను బాగా అర్థం చేసుకోవడానికి మనకు ఎంతగానో సాయపడుతుంది. శావేత్తలు, ఇంజినీర్లను నేను అభినంది స్తున్నాను. మిషన్ విజయవంతం అయినందుకు నా శుభాకాంక్షలు' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

ఆదిత్య ఎల్ 1 విజయవంతమైనందుకు తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. పరిశోధనా రంగంలో ఇస్రో మరో కీలక మైలురాయిని దాటింది అని కెసిఆర్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శావేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్, శావేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్రో శావేత్తలకు అభినందనలు తెలియజేశారు. భారతీయ అంతరిక్ష సాంకేతికతను మరింత ఎత్తుకు తీసుకెళ్లారంటూ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

## గిరిజనుల భూములపై కాంగ్రెస్ కన్ను

రాయ్‌పూర్, సెప్టెంబర్ 2 : ఛత్తీసగఢ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రచారంలో పాల్గొన్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతిని లక్ష్యం చేసుకుని 'ఆరోప్ పత్ర' పేరుతో బ్రహ్మాస్త్రాన్ని ఎక్కుపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ను ఉద్దేశించి రాహుల్ బాబాయ్ గిరిజనులకు ఏం చేశారో చెప్పాలని అమిత్ షా ప్రశ్నించారు. అంతే కాకుండా.. భూపేష్ బఘెల్ ప్రభుత్వం అవినీతిమయమైందని మండిపడ్డారు. ఛత్తీసగఢ్‌ను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దామని గిరిజన సోదరులకు చెప్పాలనుకుంటున్నానని అమిత్ షా అన్నారు. ఛత్తీసగఢ్‌ను సుందరంగా తీర్చిదిద్దే పని రమణ్‌సింగ్ చేశారని.. 32 శాతం రిజర్వేషన్లు కల్పించారని రమణ్‌సింగ్ అన్నారు. ఆశలు, నమ్మకాలను వమ్ము చేసి.. రాష్ట్రంలోని కోట్లాది మంది కష్టాన్ని తమ ఢిల్లీ కోర్టులో నింపుకోవడానికి రాష్ట్రాన్ని అవినీతికి కోటగా మార్చారని దుయ్యబట్టారు. ఛత్తీసగఢ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని గిరిజన ప్రాంతాల్లో మతమార్పిడులను నిరోధించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రైతులు, గిరిజన సోదరులు, సోదరీమణులు ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని అమిత్ షా తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోసం సిద్ధంగా ఉన్నారని హోంమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి అవినీతిని, నల్ల కుబేరులను ప్రజల ముందుకు తీసుకువస్తామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో రైతులకు 2 శాతం వడ్డీకి రుణాలు ఇచ్చే పనిని బీజేపీ చేసిందని.. మాజీ సీఎం రమణ్‌సింగ్ ఇంటింటికి బియ్యం పంపిణీ చేశారని తెలిపారు.

## బీజేపీ ఆదివాసీలను అటవీవాసులుగా పిలుస్తోంది

రాయ్‌పూర్, సెప్టెంబర్ 2 : ఛత్తీసగఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 'రాజీవ్ యువ మితాన్ క్లబ్' కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా.. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. బీజేపీ భారతదేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచిందని అన్నారు. బీజేపీ, నరేంద్ర మోడీ భారతదేశంలోని ఇద్దరు, ముగ్గురు బిలియనీర్ల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. భారత ప్రధాని అదానీపై విచారణ జరపలేరని, ఎందుకంటే విచారణ తర్వాత నష్టం అదానీకి కాదని విమర్శించారు. మరోవైపు జీఎస్టీ, పెద్దనోట్ల రద్దుతో చిన్న వ్యాపారాలు ధ్వంసమయ్యాయని, ఇవి ఉద్దేశపూర్వకంగా చేసినవేనని తప్పుపట్టారు. బీజేపీ పని ప్రజలను విభజించడం, హింసను వ్యాప్తి చేయడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడమని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. అయితే కాంగ్రెస్ చేసే పని ప్రజలను ఏకం చేయడమని అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ చెప్పుకున్న గొప్పలను రాహుల్ ప్రస్తావిస్తూ, ప్రతి ఎన్నికలకు ముందు బీజేపీ ఒక సంఖ్య చెబుతుందని, కర్ణాటకలో కూడా 230 నుంచి 250 సీట్లు గెలుచుకుంటామని చెప్పుకుందని, కానీ కర్ణాటకలోని ప్రతి పేద వ్యక్తి కాంగ్రెస్‌కు ఓటు వేశాడని అన్నారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామన్న హామీని బీజేపీ నెరవేర్చలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## డబుల్ సంబురం

(మొదటిపేజీ తరువాయి)

డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్లలో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టారా? కలలోనైనా ఊహించారా? డబుల్ ఇంజిన్‌లు అన్ని ట్రబులే తప్పా అక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు లేవు. ఈ దేశంలో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా, రూ.70లక్షల విలువ చేసే ఇండ్లను మీ చేతుల్లో పెడుతున్నాం. దయచేసి ఈ ఇండ్లను అమ్ముకోవద్దు. ఈ ఇండ్లలో పది కాలాల పాటు ఆత్మగౌరవంతో ఉండాలి. మీరందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను దీవించాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు అనేక రాజకీయ పార్టీల నాయకులు వస్తారు.. అందమైన నినాదాలు ఇస్తుంటారు. మనకు కావాల్సింది నినాదాలు కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం కావాలి. ప్రజల కలలను నిజం చేసే నాయకుడు కేసీఆర్ మాత్రమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

నగరంలో నివసిస్తున్న పేదల కల నెరవేరింది. వారు ఆత్మగౌరవంతో జీవించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయం, ప్రభుత్వ యంత్రాంగం సంకల్పంతో.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన 11,700 రెండు పడకగదుల ఇళ్లను శనివారం లబ్ధిదారులకు అందించారు. ఇళ్ల పట్టాలు అందజేయడంతో లబ్ధిదారుల సంబురం అంబరాన్నంటింది. 'గ్రేటర్' పరిధిలో ఉంటున్న పేదలకు లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామంటూ కొద్ది నెలల క్రితం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 90 వేల ఇళ్లు పూర్తి చేసింది. వాటిల్లో 5 వేల ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు ఇవ్వగా.. శనివారం నగర శివారులోని వేర్వేరు ప్రాంతాల్లో 24 నియోజకవర్గాలకు సంబంధించి ఒకేసారి 11,700 ఇళ్లు అందించింది. మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితారెడ్డి, మల్లారెడ్డి, మహమూద్ అలీ, పట్నం మహేందర్‌రెడ్డి, ఉపసభాపతి టి.పద్మారావుగౌడ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలు లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా లాటరీ తీసి ఇళ్లను కేటాయించారు. ఈ సాఫ్ట్వేర్ను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ రూపొందించారు. సొంతింట్లో నివసించాలన్న తమ కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం కొల్లూరులో 3,500 ఇళ్లను లబ్ధిదారులకు హరీశ్‌రావు పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్పల్లిలో తలసాని 1700 ఇళ్లను, మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్లో సబితారెడ్డి 2230, మేడ్చల్ నియోజకవర్గం అహ్మద్గూడలో మల్లారెడ్డి 1500, చంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ, ఫరూక్నగర్లలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో కలిసి మహమూద్ అలీ 770, పటాన్చెరు నియోజకవర్గంలోని కర్దానూరులో పట్నం మహేందర్‌రెడ్డి 500, మేడ్చల్ జిల్లా ప్రతాప సింగారంలో టి.పద్మారావుగౌడ్ 1000, ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలోని శ్రీరాంనగర్లో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి 500 ఇళ్లను అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చెల్లెలే హంతకురాలు

(మొదటిపేజీ తరువాయి)

(అడ్డగుట్ట, ప్రగతి నగర్, హైదరాబాద్) (చందన లవర్), ఏ3-గా సయ్యద్ అలీ మహబూబ్ (ఉమర్ షేక్ సుల్తాన్ తల్లి), ఏ4-గా షేక్ అసియా ఫాతిమా(ఉమర్ షేక్ సుల్తాన్ చెల్లి), ఏ-5గా హఫీజ్ (ఉమర్ షేక్ ఫ్రెండ్)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు బంగారు వడ్డానాలు, పెద్ద బంగారం హారం ఒకటి, పెద్ద బంగారు గాజుల-3, ఒక బంగారు కంకణం, చిన్న హారాలు, లక్ష రూపాయల క్యాష్, సెల్ ఫోన్, క్రైమ్ పద్ద వాడిన చున్నీని(స్కార్ఫ్) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ప్లాన్ ప్రకారం అక్కకు వోడ్కా తెప్పించింది..**

ఈ కేసు విచారణకు 5 బృందాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆర్మూర్-బాల్కొండ రూట్‌లో నిందితులు పట్టుబడ్డారు. చందనకు సుల్తాన్ అనే ప్రేమికుడు ఉన్నాడు. గత నెల 19న కోరుట్లకు వచ్చిన సుల్తాన్‌ను పెళ్లి చేసుకోవాలని చందన కోరింది. దాంతో ఆగస్టు 28న కోరుట్లకు వచ్చాడు సుల్తాన్. ప్లాన్‌లో భాగంగా చందన తన అక్క దీప్తికి వోడ్కా తెప్పించింది. ఇద్దరు కలిసి తాగారు. దీప్తి మత్తులోకి జారుకున్నాక ఇంట్లో ఉన్న ఆభరణాలు, డబ్బుతో ఎస్కేప్ కావాలని చందన అనుకుంది.

**సడెన్‌గా నిద్రలేచిన దీప్తి..**

దీప్తిని ఆమె సొంత చెల్లి చందన చంపినట్లు ప్రాథమికంగా నిర్ధారించాము. తల్లిదండ్రులు హైదరాబాద్ వెళ్లడంతో తన బాయ్ ఫ్రెండ్ ఉమర్ ను చందన అర్ధరాత్రి ఇంటికి పిలిచింది. అంతకుముందే అక్క దీప్తికి వోడ్కా తాగించింది. ఉమర్, చందన డబ్బులు, బంగారు ఆభరణాలు తీసుకుంటూ ఉండగా.. దీప్తి సడెన్‌గా లేచి అరిచింది. దీంతో భయపడిపోయిన చందన తన బాయ్ ఫ్రెండ్ సాయంతో.. స్కార్ఫ్ (చున్నీ), ప్లాస్టర్ వేసి దీప్తిని బిగించింది. దీప్తి ముక్కు, నోరు కవర్ అయ్యే విధంగా, ముఖ్యంగా అరవకుండా ఉండేలా స్కార్ఫ్‌తో బిగించారు. దాంతో దీప్తి సోఫా మీద పడిపోయింది. వెంటనే ఉమర్, చందన కలిసి.. మరో స్కార్ఫ్‌తో చందన చేతులు కట్టేశారు.

**సహజ మరణం అని నమ్మించేలా సీన్ క్రియేట్..**

మూతికి స్కార్ఫ్ బిగించినా ఇంకా అరుపులు వస్తున్నాయని చెప్పి ఇంట్లో ఉన్న ప్లాస్టర్ ను దీప్తి మూతికి వేసింది చందన. అలా 10 నిమిషాలు గడిచాయి. ఆ తర్వాత దీప్తిలో చలనం లేకుండా పోయింది. దీప్తి చనిపోయాక బంగారం, డబ్బు తీసుకుని చందన తన బాయ్ ఫ్రెండ్ తో పారిపోయింది. లక్ష 20వేల రూపాయల క్యాష్, 70 తులాల గోల్ బ్యాగులో వేసుకుని ఎస్కేప్ అయ్యారు. వెళ్లిపోవడానికి ముందు దీప్తి మూతికి ఉన్న ప్లాస్టర్, స్కార్ఫ్ అన్నీ తీసేశారు. దీప్తిది సహజ మరణం అని నమ్మించేలా, వోడ్కా తాగి చనిపోయిందనేలా సీన్ క్రియేట్ చేసింది చందన.

ఉదయం 5గంటల ప్రాంతంలో చందన, ఉమర్ కారులో హైదరాబాద్ వెళ్లారు. డబ్బుతో నగలతో ముంబై కానీ, నాగ్ పూర్ కానీ వెళ్లిపోవాలని అక్కడే పెళ్లి చేసుకుని ఉండాలని చందన, ఉమర్ ప్లాన్ చేశారు. ఉమర్ కు ఆమె తల్లి, చెల్లి, బంధువు సహకరించారు అని జగిత్యాల ఎస్పీ భాస్కర్ కేసు వివరాలను వెల్లడించారు.

## అట్టహాసంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

రూపుదిద్దుకున్న 'ది చెన్నై షాపింగ్ మాల్' శనివారం ప్రారంభమైంది. ఖమ్మంలోని బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్‌ను ప్రముఖ సినీనటి కృతి శెట్టి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రారంభ వేడుకలో షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి జనార్దన్ రెడ్డి, మర్రి వెంకటరెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మర్రి జమునా రెడ్డి, మర్రి మధుమతి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు, ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, జ్యూయాలరీ, పలు వస్త్ర అభరణాల విభాగాలను ప్రారంభించారు. సినీనటి కృతిశెట్టి మాట్లాడుతూ.. చెన్నై షాపింగ్ మాల్ ది బెస్ట్ షాపింగ్ మాల్. నాణ్యత, నమ్మకం గల చెన్నై షాపింగ్ మాల్‌ను ఆదరించండి, తక్కువ ధరలకే వస్త్ర, అభరణాలను పొందండి. ఖమ్మంలో రెండవ బ్రాంచ్, రాష్ట్రంలో 17వ షోరూం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని షోరూంలో కంటే నమ్మకమైన, నాణ్యమైన, సరసమైన ధరలకు లభించే వస్త్ర, అభరణాలు చెన్నై షాపింగ్ మాల్ లోనే లభిస్తాయని తెలిపారు. మీ ఇంట జరిగే వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు 'చెన్నై షాపింగ్ మాల్'లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మీ ఆదరభిమానాలు ఎల్లకాలం ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, అందుకు మీ ప్రేమ ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కృతిశెట్టి నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శించారు. బంగారు, వెండి అభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. ఖమ్మంకు సినీనటి కృతిశెట్టి రావడంతో అభిమానులు భారీగా తరలివచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకారుల నృత్యాలు, జబర్దస్త్ టీం హాస్యవల్లరి అభిమానులను ఆకట్టుకున్నాయి. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. జబర్దస్త్ టీం శివారెడ్డి, ముక్కు అవినాష్, అదిరే అభి, యాంకర్ మృదుల, తాగుబోతు రాజమౌళిల హాస్యవల్లరి అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## జమిలి జట్టు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

మధ్య ప్రదేశ్, మిజోరాం, తెలంగాణ, రాజస్థాన్ శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలు డిసెంబర్‌లో జరగాల్సి ఉంది. మరో వైపు హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ శాసన సభల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికల అనంతరం 5 నుంచి 7 నెలల్లోగా జరగవలసి ఉంది. ఈ రాష్ట్రాలన్నిటి తోనూ సంప్రదించి, లోక్‌సభ ఎన్నికలతో పాటు శాసన సభల ఎన్నికల నిర్వహణకు ఒప్పించాలని కేంద్రం భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ మిగిలిన 15 రాష్ట్రాల పరిస్థితి వేరుగా కనిపిస్తోంది. వీటిలో కొన్ని రాష్ట్రాల శాసన సభల పదవీ కాలం ఒక ఏడాది నుంచి నాలుగేళ్ల వరకు ఉంది. ఉదాహరణకు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం రాష్ట్రాల్లో 2022లో ఎన్నికలు జరిగాయి. ఈ 15 రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు లేవు. కొన్నిటిలో బిజెపి, మరికొన్నిటిలో కాంగ్రెస్, ఇతర పార్టీలు, కూటములు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నాయి కాబట్టి అధికారాన్ని ముందు గానే వదులుకోవడానికి ఇష్టపడే అవకాశం లేదు. అందుకే పాక్షిక జమిలీకి ప్రతిపాదిస్తారని అంటున్నారు.

# డా.వైఎస్ఆర్‌తోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది

- నాడు గౌరవెల్లి ప్రాజెక్టుకు బొమ్మ వెంకన్న కృషి
- వై.ఎస్.ఆర్.వర్ధంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొన్నం

హుస్నాబాద్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.ఆర్.తోనే గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది పడిందని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో డా.వై.ఎస్.ఆర్. వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసారు. ఈ వేడుకకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచే విధంగా గౌరవెల్లి ప్రాజెక్టును ఆయన తీసుకువచ్చారని కొనియడారు. బస్సుయాత్ర, పాదయాత్ర చేసినపుడు ఈ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులను కేటాయించిన మహనీయుడు డా.వై.ఎస్.ఆర్ అని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కోసం మాజీ శాసనసభ్యుడు బొమ్మ వెంకటేశ్వర్లు (వెంకన్న) ఎనలేని కృషి చేసారని ఆయన గుర్తు చేసారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు కాంగ్రెస్ హయంలోనే 80 శాతం పూర్తి అయ్యాయి అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరిచిన మహానేత రాజశేఖర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకాలను ప్రజలకు అందజేసి చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకున్న మహానేత వై.ఎస్.ఆర్. అని ఆయన తెలిపారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత డా.వై.ఎస్.ఆర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్నారు. రూ.185 లకే తొమ్మిది రకాల రేషన్ వస్తువులను అందజేసి పేదలను అదుకున్నారని ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, బీసీ సెల్ పోతుగంటి బాలయ్య, ఎస్టీ సెల్ జిల్లా మాజీ కన్వీనర్ వెన్న రాజు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, నాయకులు కర్ర రవీందర్‌రెడ్డి, కల్లపల్లి కావ్య, బండి కుమారస్వామి, గుగులోతు రాంబాబు, వడ్డేపల్లి వెంకటరమణ, అయిత శ్రీధర్, సంగ కుమార్, విద్యాసాగర్, బూరుగు సతీశ్, తదితరులున్నారు.






# ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి

- తుక్కాపూర్ స్మృతివనంలో ముత్యంరెడ్డి 4వ వర్ధంతి
- ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తా
- ఆదరిస్తే దుబ్బాను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్: మాజీమంత్రి దివంగత చెరుకు ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పడ్డాయని, నేడు తెలంగాణ సాధించుకున్న తర్వాత నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గల స్మృతి వనంలో ఆయన ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ముత్యంరెడ్డి ఎనలేని కృషి చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో దుబ్బాక (దొమ్మాట) నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని, రాష్ట్ర ఏర్పాటు తర్వాత నియోజకవర్గ అభివృద్ధి అట్టడుగు స్థానంలో నిలిచిందని ఆరోపించారు. ఇక్కడి నుండి రెండుసార్లు ఎంపిగా గెలిచిన కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారో తెలపాలన్నారు. ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న అల్వాల బ్రిడ్జి నిర్మాణం చేయడం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల కాలేదని, అకాల వర్షాలకు రైతుల పంటలు దెబ్బతింటే నాలుగు నెలలు గడిచినా పంట నష్టపరిహారాన్ని ఇవ్వడం చేతకాలేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని లబ్ధిదారులను మోసం చేయడమే కాకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే గృహలక్ష్మి పథకం పేరు చెప్పి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని నాలుగేళ్లుగా కాలయాపన చేసి రైతులకు వడ్డీ భారం మోపడమే కాకుండా ఆ వడ్డీలకు బ్యాంకులకు అందించకపోవడం వల్ల రైతులకు భారంగా మారిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పిన హామీ అటకెక్కిందని, రైతులు అన్ని విధాలా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గత ఉప ఎన్నికల్లో బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదో ప్రశ్నించాలని ప్రజలను కోరారు. ఇంట్లో ఇద్దరికి రూ. 4 వేల పెన్షన్ అందిస్తామని, పంటల మద్ధతు ధరలు పెంచుతామని, ఎస్‌టి, ఎస్సీ మైనార్టీ డిక్లరేషన్‌ల ద్వారా వారికి అన్ని రకాలుగా పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్, మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర సెక్రటరీ రాచకొండ ప్రశాంత్, బూస నిరంజన్‌రెడ్డి, ఎన్నం భూపాల్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.

# త్వరలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- వైఎస్ఆర్, ముత్యంరెడ్డిల సేవలు మరువలేనివి
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చెరుకు ముత్యంరెడ్డిల వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివగంత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, దివంగత ఎమ్మెల్యే ముత్యంరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. దివంగత ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గ ప్రజల కోసం రోడ్ల నిర్మాణాలు, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశ్టి దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి తప్పితే ఇప్పటికీ ఏ నాయకుడు అభివృద్ధి చేయలేదన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్‌లు, ఉచిత విద్యుత్‌లు, ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో సంక్షేమ అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడున్న బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు కేవలం వారి పబ్బం గడుపుకోవడం కోసమే రాజకీయ కాలయాపన చేస్తూ కమీషన్‌ల కోసం కక్కుర్తి పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఒకసారి ఆలోచించి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, మహేష్, ప్రభాస్, వెంకట్ గౌడ్, యాదా గౌడ్, మహేష్, పర్శరాములు, కనకరాజు, రత్నారెడ్డి, కొండల్‌రెడ్డి, కనకయ్య, కన్నారెడ్డి, సామిల్, ఎల్లేష్; కర్ణాకర్, బిక్షపతితోపాటు తదితరులు ఉన్నారు.

## ఐఓసి భవనం ప్రారంభానికి ముహుర్తం ఫిక్స్

- ఈ నెల 6 న మంత్రి హరీశ్‌రావుతో ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సతీశ్ కుమార్



హుస్నాబాద్,సెప్టెంబర్ 2, (మనం న్యూస్): హుస్నాబాద్ సమీకృత కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి ముహుర్తం ఫిక్స్ చేసినట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కిషన్ నగర్ వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐఓసీ) బిల్డింగ్‌ను శనివారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సందర్శించి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 న రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఐఓసి బిల్డింగ్‌ను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల వెంకన్న, ఎడబోయిన తిరుపతిరెడ్డి, వొడితల ఇంద్రనీల్, వాల నవీన్, ఆయా శాఖల అధికారులు, తదితరులున్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఆధ్యా స్కూల్ విద్యార్థులు

- అభినందించిన ఆధ్యా స్కూల్ చైర్‌పర్సన్ మాధవిలతా రెడ్డి




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్: పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆధ్యపాఠశాల చైర్‌పర్సన్ మాధవిలతా రెడ్డి అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ అమీర్‌తో కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాధవిలతారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెలలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహించి శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఆధ్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 4, 5వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్‌లకు సంబంధించి 240 సీట్లకు గాను సుమారు 1200 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించగా తమ పాఠశాల నుండి 4వ తరగతి చదువుతున్న ఆర్. లోకేష్‌రెడ్డి, 5వ తరగతి చదువుతున్న వినయ్‌లు హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్తులో వారు ఉత్తమ క్రీడాకారులుగా ప్రతిభ చూపాలని రాష్ట్రంతోపాటు దేశాన్ని గర్వించేలా చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన పిఈటి ప్రభాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి ప్రభాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెంపు



కొండపాక, సెప్టెంబర్ 02, మనం న్యూస్: విద్యార్థులు చిన్నప్పటి నుంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, దాంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా. శ్రీధర్ విద్యార్థులకు సూచించారు. కొండపాక పిహెచ్‌సి ఆవరణలో శనివారం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతంగా ఉండడం కోసం పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. రోగ నిరోధక శక్తి తగ్గితే తరుచూ అనారోగ్యానికి గురవుతారన్నారు. యాంటీ బయాటిక్ మందులు అతిగా వాడకూడదన్నారు. పొగతాగడం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ మక్బుల్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సంక్షేమ పథకాలే నేటికీ అమలు

- వైఎస్ఆర్‌ను కోల్పోవడం చాలా బాధాకరం
- కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు ఇమామ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలో ఇప్పటికీ అమలవుతున్నాయని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో శనివారం వారు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో రెండుసార్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి బాధాకరమన్నారు. వైఎస్ఆర్ చేసిన సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఆయన అందరి హృదయాల్లో నిలిచిపోయారన్నారు. వైఎస్ఆర్ కలలుగన్న ఆశయాలను అందించేందుకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తప్పెట శంకర్, గ్యాదరి మధు, గయసుద్దీన్, సుంచు రమేష్, రాషద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి

తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్: నిరుపేదలను ఆపత్కాలంలో ఆదుకుంటూ వారికి ఎల్లప్పుడూ అండగా తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి ఉంటున్నారని కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కుర్మ మురళి తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కుర్మ కర్రోల్ల ఎల్లవ్వ కుటుంబాన్ని శనివారం బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్న శ్రీకాంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కుర్మ మురళి, మండల యువజన నాయకులు బొమ్మెడ కర్ణాకర్, స్వామి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణ సముదాయ భవనంతో రైతులకు ఎంతో మేలు

- పిఎసిఎస్ చైర్మన్ బక్కి వెంకటయ్య



మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్: రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ బక్కి వెంకటయ్య, వైస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లిలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో దుకాణ సముదాయాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతలకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు దుకాణ సముదాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాంరెడ్డి, రవి, రమేష్, నాగులు, సిఈఓ రాజు, నాయకులు లింగం, శ్రీనివాస్, ప్రభాకర్, రంజిత్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రశ్నిస్తేనే పని చేస్తారా?

- మండల వ్యాప్తంగా పదేపదే కరెంటు సమస్యలు
- విద్యుత్ అధికారుల తీరుపై ఎంపిపి చందనరెడ్డి ఆగ్రహం




పాపన్నపేట, సెప్టెంబర్ 02, మనం న్యూస్: విద్యుత్ అధికారుల పనితీరుపై పాపన్నపేట ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారులను ఉద్దేశించి అధికారులు, సిబ్బంది ప్రజలు పశ్నిస్తేనే పని చేస్తారా. అంటూ నామమాత్రంగా పనులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో పదే పదే కరెంటు సమస్యలు పరిష్కరించలేదని ప్రజాప్రతినిధులు సభలో తెలపడం, మాకు ఇక్కడ కూర్చోవడం ఇబ్బందికరంగా ఉందని వాపోయారు. అదేవిధంగా ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని, మెరుగైన వైద్య సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు ఎందుకు వెళ్లారని అధికారులను ప్రశ్నించారు. సిజేరియన్‌లను ప్రోత్సహించకుండా సాధారణ ప్రసవాలకు కృషి చేయాలన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విష్ణువర్ధన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌడ్ పాషా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల కార్యవర్గం ఎన్నిక

కొండపాక, సెప్టెంబర్ 02, మనం న్యూస్: కొండపాక మండల ఆర్ఎంపి, పిఎంపీల కార్యవర్గాన్ని శనివారం నాడు ఎన్నుకున్నారు. మండల పరిధిలోని దుద్దెడ శివారు ఎల్లమ్మ ఆలయం వద్ద కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిద్దె సెంబయ్య, ఉపాధ్యక్షులుగా నందాల భాస్కర్, కార్యదర్శిగా బుద్ధి నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సాకేత పాఠశాల

- పాఠశాలలో చదివిన విద్యార్థికి ఎంబీబీఎస్‌లో సీటు
- సేవా దక్పథంతో విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని భీమారం 55 డివిజన్లో గల సాకేత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితా లలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి సంవ త్సరం ఎస్ఎస్సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సష్టిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సి పాల్ దేవులపల్లి మంజుల తెలిపారు. 2006లో పాఠ శాల స్థాపించిన స్థాపించి ప్రారంభించినప్పటి నుం డి ఇప్పటివరకు పాఠశాల యాజమాన్యం ధనార్జనె స్వార్థంతో కాకుండా సేవా దక్పథంతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ అన్ని రంగాలలో వారిని ప్రోత్సహిస్తూ ఎస్ఎస్సి ఫలితాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యను అందిస్తున్నారు. సాకేత. పాఠశాలలో చదివిన విద్యార్థిని నెదునూరి శివాంజలి ఇటీవల ఎంబిబి ఎస్‌లో సీటు సాధించి తమ పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివాంజలిని పాఠశాల యాజమాన్యం డాక్టర్ దేవులపల్లి వేణుగోపాల్, దేవులపల్లి మంజుల పాఠశాలలో అభినం దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల స్థాపిం చినప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యతోపాటు కార్పొరేట్ స్థాయిలో అన్ని రంగాలలో శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు గాను పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి మంజుల ఉత్తమ ఉపాధ్యాయురా లుగా. అవార్డు అందుకున్నారు.



తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యతోపాటు మేధస్సుకు పదును పెట్టె క్విజ్ పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శనతో సజనాత్మకత, సైన్స్‌పై అవగాహన పెంచుతూ తమ పాఠశా లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దంత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలి పారు. తెలంగాణ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కేసీఆర్ నిర్వహి స్తున్నటువంటి హరితహారంలో భాగంగా విద్యార్థులతో పాటు యజమాన్యం చుట్టుపక్కల మొక్కలు నాటడం మొక్కలను కాపాడాలని విద్యార్థులు సైకిల్ యాత్ర చేపట్టమన్నారు. విద్యార్థులతో నగరంలోని అనాదాశ్రమాలను సందర్శించి అనాధలకు పండ్లు పంపిణీ చేయడం పాఠశా లలో విద్యార్థులతో వివిధ సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడానికి బహుమతులు అందజేశామన్నారు. విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి వారి యొక్క ప్రతిభా వెలికితీయడం విద్యార్థులకు సైన్స్‌పె అవగాహన పెంచడంతో పాటు జిల్లా, రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ కార్యక్రమాలకు పంపించడం అక్కడ తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఇన్స్పైర్ పోటీలు నిర్వహించి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపించామని అన్నారు.




పచ్చదనం కార్య క్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటుట, పాఠశాలలో వివిధ కల్చరల్ కార్యక్రమాలతో పాటు ఇక ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ దేవులపల్లి మంజుల తెలిపారు.



## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లే

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం ఏల్గూర్ రంగంపేట, సంగెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎల్గూర్ రంగంపేట గ్రామంలో రూ 40 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామపంచాయతీ భవనాలకు శంఖుస్థాపన, రూ 82 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, పల్లె ప్రకతివనం, స్మశానవాటిక లను ప్రారంభించారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన సంగెం, కుంటపల్లి, గాంధీనగర్, కొత్తగూడెం, ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్, బక్కోజినాయక్ తండా గ్రామాలలోని 1200 మంది రైతులకు గాను 1 కోటి 29 లక్షల 19 వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడటమే కాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంపై విషప్రచారాల చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలోలేని వి. దంగా సంక్షేమ పథకాలను అమలవుతున్నాయన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు మేలు చేసే ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఆదర్శంతమైన పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, రైతుబంధు కన్వీనర్లు, ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు కొలిపాక సతీష్



స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : ఘనపూర్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి మహ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోలి పాక సతీష్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు అనంతరం సతీష్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల మధ్య బ్రతికే ఉన్నారు వైఎస్ రాజశేఖరరెడ్డి అతను ప్రజల కోసం పని చేస్తూ 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్ మెంట్, రిజర్వాయర్ ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కుతుందని ఏనాడూ కూడా రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు పనిచేసేవారు వారు చేసిన అభివద్ధి పనులు ఎవరు మర్చిపోలేని తెలుపు చున్నాను ఆనాడు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీని కాపాడుటలో వెన్నుదన్నుగా ఉన్నాడని ఎంతోమంది నాయకులను కార్యకర్తలను తయారు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కినది అన్నారు పంచ కట్టి ఒక రైతు లాగా ఆయన చేసిన పాదయాత్ర ఇప్పటికీ మర్చిపోలేదని అన్నారు గ్రామాలలో వైఎస్ పేరు చెప్తే కన్నీరే తప్ప ఎవరు ద్వేషం కోపం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం ఉపేందర్. జంపాల శ్రీనివాస్. పొన్న శేఖర్. పొన్న మధు. ప్రసాద్. రమేష్ తదతరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద దివంగత మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

కేయూ, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎన్.ఎస్.యు.ఐ యూత్ కాంగ్రెస్ మరియు విద్యార్థి నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో దివంగత మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గ శాసన సభ టికెట్ ఆశావాహులు సోల్తి.కిరణ్ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు అనంతరం లిసోల్తి. కిరణ్ గౌడ్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పాలనలో అన్ని వర్గాల వారి కి సమూచిత న్యాయం జరిగిందని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత డాక్టర్. వైఎస్ఆర్ గారికి దక్కుతుందని ముఖ్యంగా విద్యా ర్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుండి వచ్చిన విద్యా ర్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వమే ఫీజు చెల్లించే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టి ఉన్నత చదువులు అందించిన ఘనత వైయస్సార్ గారికి దక్కుతుందని అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ 104.108 సర్వీసులు రైతులకు ఉచిత విద్యుత్తు రైతు రుణ మాఫీ మహిళలకు పావలా వడ్డీకే రుణాలు రెండు రూపాయలకే కిలో బియ్యం అభయ హస్తం రాజీవ్ ఉద్యోగ శ్రీ ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కోసం పాటుపడిన వ్యక్తి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ వైయస్సార్ గారు ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన అన్నారు. అదేవిదంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కష్ణన్ మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా కాకతీయ యూనివర్సిటీ నుండి ఉన్నటువంటి విద్యార్థి ఉద్యమ నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్లు ఇవ్వాలని రాష్ట్ర అధిష్టానాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పాషా, విద్యార్థి నిరుద్యోగ నాయకులు అంబాల. రాజేష్, విద్యార్థి ఉద్యమ నాయకులు సుధగాని మధు గౌడ్,అన్వేష్,మహేందర్, శ్రీను, కష్ణ, మహి, నాగరాజు, అన్వేష్, రమేష్, బన్నీ, మొదలగు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 5న ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు


- మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం
- అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 1980 మంది ఉపాధ్యాయులకు సత్కారం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అరూరి



వరంగల్, సెప్టెంబర్ 02, మనం ప్రతినిధి : సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో సెప్టెంబర్ 5 న నిర్వహించనున్న గురుపుజోత్సవ వేడులపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 226 ప్రభుత్వ పాఠశాలలు, 30 రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేస్తున్న 1989 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన ''మన బడి మన బాధ్యత'' కార్యక్రమంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు, స్టడీ మెటీరియల్ అందిస్తూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలాల వారిగా మండల విద్యాశాఖ అధికారులకు శాలువాలు పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. గురుపుజోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన స్థానిక సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మన బడి మన బాధ్యత కోఆర్డినేటర్ దోమ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి

- పంప్ హౌస్ ఆపరేటర్ల కార్మికుల నిరసన ..ధర్నా



స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని పంప్ హౌస్‌లో పనిచేస్తున్న పంప్ హౌస్ ఆపరేటర్ కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ అందే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్టేషన్ఘన్పూర్ పంపు ఆపరేటర్ల (సైట్) అధ్యక్షులు గోపగోని కౌశిక్ తెలిపారుశనివారం పంప్ హౌస్ దగ్గర దాదాపు 40 మంది కార్మికులు నిరసన మరియు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 400 మంది కార్మికులు పంప్ హౌస్లలో పనిచేస్తున్నారని స్టేషన్ఘన్పూర్ పంప్ హౌస్ వద్ద 40 మంది కార్మికుల పనిచేస్తూ గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు ఉద్యోగ భద్రత లేదు పిఎఫ్ సౌకర్యం కల్పించడంలో కాంట్రాక్టర్ కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని విధులను నిర్వహిస్తున్న మాకు జీతాలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు ఇప్పటివరకు మాకు పిఎఫ్ కట్టడం లేదని నెలవారీ జీతాలు రాకపోవడంతో మా కుటుంబాలు మావి పిల్లలను చదివించుకునే పరిస్థితి లేదని ఇదేమి న్యాయం అని అడుగుతే తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మమ్మల్నితొలగిస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారుతెలంగాణ ఉద్యమంలో మాలాంటి యువకులు ఎంతో మంది పనిచేశారని తెలంగాణ సాధిస్తే మా బతుకులు బాగుపడతాయని ఉద్యోగాలు వస్తాయని ఉన్న ఉద్యోగాలకు భద్రత ఉంటుందని భార్యాపిల్లలతో కుటుంబంతో చాలా సంతోషంగా ఉంటామని అనుకుంటే 14 సంవత్సరాలు చేస్తున్న మాకు ఈరోజు ఉద్యోగ భద్రత కరువైందని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని జీతాలు పడితే ఉద్యోగాల నుండి తొలగింప ఇదెక్కడి న్యాయం. అంటూ వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని లేనియెడల మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సుభాష్ సంపత్ రాజ్ మహేష్ రజినీ రెడ్డి వెంకన్న రఘు లతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

### వేతనాలు వెంటనే చెల్లించాలి

### కార్మికులను తొలగిస్తే ఊరుకునేది లేదు

### సిఐటియు కార్యదర్శి యాకయ్య ...

స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలో పంపు హౌస్‌లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి యాకయ్య డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంప్ హౌస్‌లో పనిచేస్తున్న కార్మికులు. పంప్ హౌస్ ఏ కాకుండా విద్యుత్ శాఖకు సంబంధించిన విధులను కూడా నిర్వహిస్తున్నారని నాలుగు నెలలు జీతాలు రాకపోయేసరికి కుటుంబం వీధిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కావున వెంటనే కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించాలని తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని వారి కుటుంబాలకు అండగా నిలచి ఆందోళనలు చేపడతామని అన్నారు.

## పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు

- వైఎస్ రాజశేఖరరెడ్డి..



పర్వతగిరి, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి వైఎస్సార్ అని యూత్ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ రాజశేఖర రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ మాట్లాడుతూ ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యా దాత. ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాత. పంట ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత భూ పంపిణీ, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహానేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్ ,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగం వెంకన్న, దెబ్బెట నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్, బొట్ల కుమార్ ,గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాము, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు గూడు కల్పించడమే గృహలక్ష్మి పథకం ఉద్దేశ్యం

- అర్హులైన వారందరికీ దశలవారీగా గృహలక్ష్మిని వర్తింపజేస్తాం
- బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ నిరాశ్రయులుగా ఉండకుండా అందరికి గూడు కల్పించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వార ఇల్లు కట్టుకునేవారికి 3 లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కష్ణారెడ్డి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలమేరకు మండల కేంద్రంలో గహాలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన నూతన గహా నిర్మాణ పనులను కంది కష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, కష్ణ చైతన్య లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గూడు లేని నిరుపేదలందరికి దశలవారీగా ఈ పథకంలో ఎంపిక చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు పునాది (బేస్‌మెంట్) దశలో లక్ష రూపాయలు, గోడలు కట్టిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీలకతీతంగా పూర్తి పారదర్శకంగా ఈ పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు రమేష్, గుగులోతు రాజు, బండి చంద్రమౌళి, రుద్రమాచారీ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్



మల్హార్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు సాయం అందించి భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ తమ గొప్ప మనసు చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు తన ప్రోటోకాల్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళ్తే రుద్రారం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మూడెత్తుల రమేష్ తన కుటుంబంతో కలిసి బస్వాపూర్ నుండి రుద్రారం వస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోగా రమేష్ కుటుంబ సభ్యులు గాయపడ్డారు. కాగా, ఆ సమయంలో అటుగా వెళ్తున్న భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ క్షతగాత్రులను చూసి చెలించిపోయారు. వెంటనే గాయపడిన రమేష్ కుటుంబాన్ని తన ప్రోటోకాల్ వాహనంలో ఆమె దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. హాస్పటల్ కి తరలించి వైద్య సౌకర్యం కల్పించి గాయపడిన కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## సమన్వయంతో పని చేద్దాం మరోసారి విజయాన్ని సాధిద్దాం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, సెప్టెంబర్ 02, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో కోట్ పల్లి మండలం పరిధిలోని బీరోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, లక్ష్మణ్, మోహియాద్దిన్, చౌదరి చంద్రశేఖర్,నర్సింలు వారి అనుచరులు మొత్తం కాంగ్రెస్ పార్టీ నుండి 60 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎంపికైన మంజుల రాథోడ్‌కు సన్మానం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- బీసీ కమిషనర్ మెంబర్ శుభ ప్రద్ పటేల్



బషీరాబాద్ సెప్టెంబర్ 02, మనం న్యూస్: బషీరాబాద్ మండల్ జీవన్గి గ్రామానికి చెందిన మంజుల రాథోడ్ ఎస్సైగా ఎంపిక అయినందుకు శనివారం రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, బీసీ కమిషనర్ నెంబర్ శుభ ప్రద్ పటేల్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంలో మంజుల రాథోడ్ మాట్లాడుతూ నేను మారుమూల ప్రాంతంలో జన్మించి ఎస్సైగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది ఈరోజు ఇంత ఘనంగా సన్మానించినందుకు కలెక్టర్ నారాయణరెడ్డి, బిసి కమిషనర్ నెంబర్ శుభప్రద్ పటిల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దామర్‌చెడ్ గ్రామంలో ధ్వజస్తంభం ఏర్పాటు

- బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి



బషీరాబాద్ సెప్టెంబర్ 02, మనం న్యూస్: బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయ దేవాలయం ముందు ధ్వజ స్థంభం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని పూజారులచే ఘనంగా పూజా నిర్వహించి గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దల మరియు ధ్వజ స్థంభం దాత రిటైర్డ్ ఎంఈఓ నర్సింలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేయడం అదేవిధంగా దేవస్థాన కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి సర్పంచ్ నర్సిరెడ్డి సొసైటీ డైరెక్టర్ నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రాములు నాయక్, ఎంపిటిసి రాజు,సుధాకర్ రెడ్డి, బిచ్చి రెడ్డి వెంకట్ రెడ్డి, రవి రాములు రమేష్ శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, నరేష్ చౌవాన్ వెంకట్ రెడ్డి శామప్ప నరేంద ర్ రెడ్డి నరేష్ భారీ ఎత్తున మహిళలు యువకులు ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి పెద్ద పీట



కోటపల్లి, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): శనివారం మండల మహిళా సమాఖ్య భవనంలో మండల మహిళా సమాఖ్య 7వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్డిఏ డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సంఘాల మహాసభలలో భాగంగా మార్పులు కొత్తగా చేర్చే పనులపై గ్రామ సంఘాలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుంది అని అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల వార్షిక బడ్జెట్ ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నత లక్ష్యంగాబ్యాంకుల ద్వారా రుణాలను పంపిణీ చేస్తుందని అన్నారు. అంతేకాకుండా గ్రామ సంఘాల్లో చేసిన పనులను వివరిస్తూ ఇకముందు చేపట్టే పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, ఏపీఎం శివయ్య, సిసి భీమ్లా నాయక్, సంజీవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి శశికళ, కోశాధికారి సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి






తాండూర్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : నేడు స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ నియోజకవర్గంలోని శివారెడ్డిపేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలోగల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొనాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని బి ఎల్ ఓ లకు సూచించారు. బిఎల్ఓల వద్ద ఉన్న ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకుని, సవరణలు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలన్నారు. బియల్ఓ లు ఇంటింటికి తిరిగి చనిపోయిన ఓటరు వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు సేకరించి విచారణ చేసి జాబితా నుండి తొలగించాలని తెలిపారు. ఓటరు పేరును జాబితా నుండి తొలగించే ముందు ఆధార్ కార్డు పై సెల్ఫ్ అటాస్టేషన్ తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు దొరలకుండా బిఎల్ఓలు పూర్తి బాధ్యత వహిస్తూ, తప్పులు లేని స్పష్టమైన ఓటర్ జాబితాను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటర్ నమోదు, తొలగింపు, మార్పులు చేర్పులపై వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి బి ఎల్ ఓలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు బిఎల్ఓ కిట్‌ను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ఎలక్షన్ డి. టి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఐదు చెక్ డ్యాంలు మంజూరు

- రూ.43.45 కోట్లు మంజూరు
- జీవో 297ని జారీ చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రతిపాదనలకు ఆమోదం



తాండూర్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషి కారణంగా నియోజకవర్గంకు కొత్తగా మరో ఐదు చెక్ డ్యాంలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు జీవో 297ని జారీ చేసింది. కొత్తగగా మంజూరు చేసిన ఐదు చెక్ డ్యాంల నిర్మాణంకు రూ.43.45 కోట్ల నిధులను కేటాయించారు. తాండూరు మీదుగా ప్రవహించే కాగ్నా నదిలో కొత్తగా మంజూరు అయిన ఐదు చెక్ డ్యాంలను నిర్మిస్తారు. పెద్దేముల్ మండలం మన్ సాన్ పల్లి, తాండూరు మండలం ఖాంజాపూర్, చంద్రవంచ, యాలాల మండలం దేవనూర్ (నాగసముందర్), రసూల్ పూర్(బెన్నూర్)ల వద్ద వీటిని నిర్మిస్తారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చొరవ కారణంగా మొదటి విడతలో తాండూరు నియోజకవర్గంకు ఆరు చెక్ డ్యాంలు మంజూరైన విషయం తెలిసిందే. తాండూరు మండలం ఎల్మకన్నె, చిట్టిఘనాపూర్, బషీరాబాద్ మండలం క్యాద్గిర, యాలాల మండలం గోవిందరావుపేట్, సంగెంఖుర్దు, పెద్దేముల్ మండలం మన్ సాన్ పల్లి వద్ద చెక్ డ్యాంల నిర్మాణంకు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి విడతలో ఆరు చెక్ డ్యాంల నిర్మాణంకు రూ.36.88 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ చెక్ డ్యాంల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి.తాజాగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కొత్తగా చెక్ డ్యాంల నిర్మాణం కొరకు చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెండో విడతలో ఐదు చెక్ డ్యాంలను మంజూరు చేసింది. ఇందుకు రూ.43.45 కోట్లను విడుదల చేసింది. మొదటి విడతతో పాటు కొత్తగా మంజూరు చేసిన చెక్ డ్యాంలతో కాగ్నా నది నిత్యం జలకళను సంతరించుకుంటుందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. చెక్ డ్యాంల నిర్మాణం పూర్తి అయితే కాగ్నా పరివాహక ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగునీటికి ఇబ్బంది ఉండబోదని అన్నారు. ప్రతిపాదించిన ఐదు చెక్ డ్యాంలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పైలట్ వైపు యువత చూపు మేమంతా మీ వెంటే

- యువ నాయకుడు జి.రాకేష్ గౌడ్



తాండూర్ సెప్టెంబర్ 02, మనం న్యూస్ : తాండూరు ప్రజలతో పాటు యువతకు భరోసా నాయకుడు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్ చెప్పారు. ఎమ్మెల్యేగా పైలట్ రోహిత్ రెడ్డి గెలుపొందిన నాటినుండి నేటి వరకు యువతకు అత్యంత ప్రాధన్యత నివ్వడంతో ప్రస్తుతం యువత పైలెట్ వైపు మొగ్గు చూపుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. ఆ జాబితాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి అవకాశం రావడంతో యువకుల్లో మరింతగా జోష్ నింపింది. దీంతో తాండూరు మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని ఎమ్మెల్యే కు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం రాకేష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ వద్ద స్థానం సంపాదించుకున్న పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు నియోజకవర్గం పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించిన తిరుగులేని నాయకుడని చెప్పారు. తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చిన పైలట్ రోహిత్ రెడ్డి మరల తాండూర్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తాండూరు ఎమ్మెల్యేగా మరోసారి విజయం సొంతం చేసుకోవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు కే నరేష్, వడ్ల రాజు, వడ్డే ఎల్లప్ప, పట్నం ధనరాజ్, సిహెచ్ కృష్ణ, చిరు, ప్రసాద్, పవన్, చంటి, నరేష్, మాస సన్నీ, అనిల్, జి. అషు తదితరులు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు.

# సోలార్ పార్కింగ్ షెడ్‌ను ప్రారంభించిన మంత్రి

- రూ.1.58 కోట్లతో నిర్మాణం
- 200 కిలో వాట్ సామర్థ్యం



ఖమ్మం, సెప్టెంబర్ 02, (మనం బ్యూరో): దేశంలోనే ప్రప్రథమంగా ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్లో రూ.1.58 కోట్లతో ఏర్పాటు చేసిన 200 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ పార్కింగ్ షెడ్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఐడిఓసిలో అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు సోలార్ షెడ్ తోపాటు, 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్, గ్రిడ్ కు అనుసంధాన ప్రక్రియను ఎంపి వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్ లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రొత్తగా నిర్మాణం చేసిన ఐడిఓసిలలో ఖమ్మం జిల్లాలో మొట్టమొదటగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన ప్లాంట్ ను ఆదర్శంగా తీసుకుని నేడు పలు కలెక్టరేట్‌లు ఖమ్మం విధానంను ఆచరిస్తున్నారని ఆయన అన్నారు. 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్‌తో రోజుకు 800 నుండి 1000 యూనిట్ల పవర్ ఉత్పత్తి అవుతుందని, ఇట్టి ప్లాంట్ ఉత్పత్తి పవర్ ని ఐడిఓసి అవసరాలకు ఉపయోగించనున్నట్లు, ఐడిఓసి అవసరాలకు పోనూ మిగిలిన పవర్, గ్రిడ్ అనుసంధానంతో గ్రిడ్‌కు వెళుతుందని, దీనితో విద్యుత్ నికర వినియోగానికి మాత్రమే బిల్లు వస్తుందని ఆయన అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో నెలకు సుమారు 80 వేల నుండి లక్ష రూపాయల వరకు విద్యుత్ చార్జీల ఆదా అవుతుందని ఆయన తెలిపారు. మొత్తం 800 నుండి 1000 వాట్ల పవర్ రోజుకు ఐడిఓసి అవసరాలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. రూ. 53 కోట్లు నూతన కలెక్టరేట్ భవనం, ఫర్నీచర్ కోసం వెచ్చించినట్లు, రూ. 20 కోట్లతో భూ సేకరణ, రూ. 2 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఇతర సదుపాయాలు, మొత్తంగా రూ. 75 కోట్లు నూతన కలెక్టరేట్ కు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాల కనుగుణంగా 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసుకున్నట్లు,క్రొత్త మండలాలు, రెవిన్యూ డివిజన్లు, 3 వేల పైచిలుకు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు పూర్వం 30 నుండి 40 మెగా వాట్ల సోలార్ పవర్ ఉండగా, ఇప్పుడు 5300 మెగా వాట్లకు చేరుకుందన్నారు. అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యధిక పర్ క్యాప్ట, అత్యధిక వరి దిగుబడి, 100 శాతం సురక్షిత త్రాగునీరు, మిషన్ కాకతీయతో భూగర్భ జలాల పెంపుమల్లన్న సాగర్, సీతారామ ప్రాజెక్టులతో ఆయకట్టు సస్యశ్యామలం, కరువు కాటకాలను తట్టుకొని నిలబడే స్థాయికి రాష్ట్రం చేరుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 70 శాతానికి పైగా ఫిట్మెంట్‌తో దేశంలోనే అత్యధిక వేతనాలు పొందుతున్నారన్నారు. ఆర్టీసీలో 43 వేల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని, జూనియర్ పంచాయతీ అధికారుల క్రమబద్ధీకరణ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేసుకున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం, ఉద్యోగులది పేగు బంధం అని, ఉద్యోగులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, పీఆర్సీ ఇస్తామని, ఆలస్యమయితే ఐఆర్ మంజూరు చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. పాలన ప్రజల ముంగిట్లోకి తెచ్చిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, 200 కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ సర్ ప్లస్ గ్రిడ్‌కి అనుసంధానం చేసినట్లు తెలిపారు. నెట్ మీటరింగ్ సిస్టం ద్వారా గ్రిడ్ నుండి నూతన కలెక్టరేట్ అవసరాలకు పోనూ మిగతా పవర్ గ్రిడ్‌లో జమ అవుతుందని, వాడుకున్న దానికి మాత్రమే బిల్లు వస్తుందని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ గ్రీన్ బిల్డింగ్ గా మారుతుందని, ఉద్యోగుల వాహనాలకు నీడ వస్తుందని ఆయన అన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు పెట్టిన పెట్టుబడిని 5 సంవత్సరాల్లో తిరిగి పొందవచ్చని ఆయన తెలిపారు. 20 ఎకరాల నూతన కలెక్టరేట్‌కు ఫెన్సింగ్ నిమిత్తం ఎంపీ ల్యాడ్ నుండి 40 లక్షలు, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన నిధుల నుండి రూ. 10 లక్షలు మంజూరు చేశారని ఆయన అన్నారు. సుడా నిధులు రూ. కోటితో గ్రీనరీ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సీఎం దూరదృష్టితో కలెక్టరేట్‌ల నిర్మాణం చేశారన్నారు. ఒకే గొడుగు క్రింద అన్ని శాఖల కార్యాలయాలతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. పరిపాలన సమర్థవంతంగా నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ నిర్మాణానికి సహకరించి మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే, సుడా చైర్మన్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిక








ఎర్రుపాలెం, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): ఎర్రుపాలెం మండలంలో రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీ బలం పుంజుకుంటోందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు , రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడబోతోంది అని, నియోజకవర్గం నుండి కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అసెంబ్లీకి ఎమ్మెల్యేగా పంపిస్తే నియోజకవర్గంలో పాటు మండలం కూడా ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. శనివారం ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి 20 కుటుంబాలు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు సమక్షంలో చేరాయి. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరుగుతుందన్నారు. పార్టీలో ఉన్న పాత వారు కొత్త వారు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని అన్నారు. అనంతరం తక్కెళ్ళపాడు, మధిర శ్రీరస్తు లో జరుగుతున్న పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మల ఇంటికి పొంగులేటి

- కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానం



ఖమ్మం, సెప్టెంబర్ 02, (మనం బ్యూరో): సీనియర్ రాజకీయవేత్త తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఖమ్మంలోని తుమ్మల ఇంటికి పొంగులేటి శనివారం వెళ్లారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత వీరిద్దరూ కలుసుకున్నారు. ఇద్దరూ ఆత్మీయంగా హత్తుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నా తుమ్మల ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేశారని, ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని కొనియాడారు. ఇప్పటికే తుమ్మలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలిశారని తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ పద్ధతి ఉందని విమర్శించారు. పొమ్మనకుండా పొగపెడతారని దుయ్యబట్టారు. తనకు చేసిన విధంగానే తుమ్మలను కూడా అవమానాలకు గురి చేశారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కాంగ్రెస పార్టీలో చేరే ముందు తాను తన అనుచరులు, మద్దతుతారులతో చర్చించానని వారందరి సూచనల మేరకే కాంగ్రెస్‌లో చేరానని పొంగులేటి చెప్పారు. తుమ్మల కూడా వారి అనుచరులతో మాట్లాడి, ఆ యన నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలిపారు.

### కార్యకర్తలతో చర్చించాక నిర్ణయం : తుమ్మల

జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుచరులతో, కార్యకర్తలతో చర్చించాక నిర్ణయం తీసుకుంటానని మాజీ ఎంఎల్ఏ తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను కలిసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాలను జిల్లాలో పారించాక రాజకీయాలను విడనాడతానని, అప్పటి వరకు రాజకీయాల్లో ఉంటానని, తప్పకుండా పోటీ చేస్తానని తెలిపారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక జానయ్యపై అక్రమ కేసులు

- సాయుధ పోరాటల నేలపై దొరల ఆగడాలను సహించేది లేదు
- ఒకే రోజు పది కేసులను ఎఫ్ఐఆర్ చేయడం పోలీసులకు ఎలా సాధ్యం
- బడుగుబలహీన వర్గాలు అణగదొక్కడానికే ఇలాంటి చర్యలు
- వట్టెపై నమోదైన కేసులను వెంటనే కొట్టివేయాలి
- మంత్రి వైఖరిని ప్రజా క్షేత్రంలో ఎండగడతాం
- రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్





సూర్యాపేట. సెప్టెంబర్ 02. మనం ప్రతినిధి: ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ రాజకీయంగా ఎదుగుతున్నాడనే దురుద్దేశంతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అక్రమకేసులు బనాయించి వేదిస్తున్నాడని, ఇందులో భాగంగానే ఒకే రోజు 74 పిర్యాధులు రావడమేంటాని యాదవ విద్యావంతు వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వట్టె జానయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి కేసులు చేయడమేంటాని, కనీసం ఒక కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటే దీనిపై క్షుణ్ణంగా పరిశీలించి కేసును నమోదు చేయడం జరుగుతుందని, అలాంటిది అధికార బిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రోద్బలంతో ఒకే రోజు 10 కేసుల్లో వట్టె జానయ్య ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల వైఖరికి ఇక్కడే అద్దం పడుతుందని విమర్శించారు. ఆగస్టు 25వ తేదిన హైదారాబాద్‌లో జరిగిన యాదవమహాసభలో వట్టె జానయ్య యాదవ్ ప్రసంగించాడని, దీనిని మర్చిపోయి అదే రోజు జానయ్య తమ భూములను లాక్కున్నాడంటు బాధితులు పిర్యాధు చేయడం చోశనీయమన్నారు. తొమ్మిది సంవత్సరాలు మంత్రి జగదీష్‌రెడ్డికి కుడిభుజంలా ఉన్న వట్టె జానయ్య రాత్రికి రాత్రే కబ్జాకోరు ఎలా అయ్యాడో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధపోరాటం నడిచిన ఈ నేలలో బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం వట్టెజానయ్య పోరాటం చేస్తుంటే అగ్రకుల నాయకులు తొక్కేస్తున్నార న్నారు. ఒక బిసీ కులానికి చెందిన వ్యక్తిని ఎదగనీయకుండా మంత్రి తన అధికార బలంతో చిత్ర హింసకు గురి చేస్తున్నారని, గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్న అగ్రకులాలు రాజ్యాధికారం ఏలుతుంటే 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీలు తమ వాట తెల్చమని కొట్లాడినందుకే మంత్రి ఇది జీర్ణించుకోలేక తమ బిసి వర్గాలలో చిచ్చుపెడుతూ, తమ యాదవ సామాజిక వర్గంనుండే కొందరిని ఉసిగొలుపుతున్నారని దుయ్యబట్టారు. కొన్ని పత్రికలు, చానళ్లు పనికట్టుకుని నయానయిం అంటు ప్రచారం చేయడం సిగ్గు చేటని, నరహంతుకుడు నయింతో జానయ్య పోల్చడాన్ని చూసి ప్రజలు అస్యహించుకుంటున్నారని, అసలు నయీం ఎవరో ప్రజలకు తెలసునని అన్నారు. జానయ్య పై వేలు పడిన ఓర్చుకునేదిలేదని, ఇకనైన మంత్రి ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ఆపివేయాలని కోరారు. నిజంగా వట్టె జానయ్య భూ అక్రమణకు పాల్పడితే మేముకూడ సహించమని, దీనికి న్యాయస్థానాలు ఉన్నాయి, అంతేకానీ రాజకీయ దురుద్దేశ్యంతో జానయ్య అణగదొక్కాలని చూస్తే యాదవ సమాజం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం జానయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అచ్చ్యుత యాదవ్, సాదం బల రాం యాదవ్, శేషు యాదవ్, మల్లికార్జున్ యాదవ్, వేణు, వెంకట్, న్యాయవాధుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల సైదులు యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



తిరుమలగిరి సెప్టెంబర్ 02, మనం న్యూస్: ఐకేపి, విఓఎల వేతనం పెంచి జీఓ విడుదల చేసినందుకు శనివారం ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి ఆ సంఘం సభ్యులు పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, మండల సమైఖ్య అధ్యక్షురాలు మంజుల, ఎపిఎం సైదయ్య, సిబ్బంది విజయలక్ష్మి, యాదగిరి, మల్లేష్, సరస్వతి, లాల్, రవీందర్, సులోచన, మాధవి, కవిత తదితరులు పాల్గోన్నారు.

## స్వయంగా సమస్యను పరిష్కరించిన సుధీర్



నడిగుడెం, సెప్టెంబర్ 02, మనం న్యూస్: మండల పరిధిలో ఎక్కడ సమస్య ఉన్న తన వంతు కృషి చేస్తు అధికారుల దృష్టికి తీసుకెళుతు తన వంతు పాత్ర పోషిస్తున్న వ్యక్తి రేవురి సుధీర్ అని స్థానిక ప్రజలు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్‌బిహెచ్‌కు ఎదురుగా ఉన్న ప్రధాన రహాదారి మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీక్ కావడంతో అదికాస్త బురదగామారి అక్కడ దొమలు, ఈగలతో ప్రజలు అనారోగ్యం పాలుఅవుతున్నారని దీనిని గ్రహించిన సుధీర్ తానే స్వయంగా పలుగు పార పట్టి గుంతలను పూడ్చివేయడంతో పాటు నీరు రాకుండా చర్యలు చేపట్టాడు. తానే స్వయంగా చేస్తున్న పనిని చూసి అక్కడి స్థానికులు సుధీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ నమోదుపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి

- కలెక్టర్



సూర్యాపేట, సెప్టెంబర్ 02, మనం ప్రతినిధి: జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణలో భాగంగా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన 6, 7, 8 ధరఖాస్తులపై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిక్ కార్డుల జారీ, ఓటర్‌కు నేరుగా అందేలా చూడాలన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించాలని, రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు బూతుల వారిగా బిఎల్‌ఎ లా నియామక వివరాలను అందించాలని కోరారు. జిల్లాలో కొత్తగా 33 పోలీంగ్ కేంద్రాలు చేపట్టామన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది బిఎల్‌ఓ సవరణ జాబిత ఎన్నికల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు చకిలం రాజేశ్వర్రావు, సవరాల సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, అబిద్, ఫరీద్ అహ్మద్, తదిత రులు పాల్గోన్నారు.

## భూస్వాముల నుండి కొనుగోలు చేసిన పట్టా చేయని అధికారులు



సూర్యాపేట, సెప్టెంబర్ 02. మనం ప్రతినిధి: భూ స్వాముల నుండి రైతులు కొనుగోలు చేసిన భూమిని పట్టా చేయకుండా రెవెన్యూ అధికారులు మీనావేశాలు లెక్కిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్య అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో ఈ నెల 6 తేదిన స్థానిక తహసిల్ధార్ కార్యాలయం నందు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం తీసుకోచ్చిన సీలింగ్ యాక్ట్ పూర్వం సూమారు 60 సంవత్సరాల క్రితం జన్నారెడ్డి, సుధీర్‌రెడ్డి అనే భూస్వాముల నుండి వెయ్యి మంది రైతులు, 3వేల ఎకరాల భూములను కొనుగోలు చేశారు. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు ఆభూములకు పట్టా పాస్ పుస్తకాలు చేయకపోవడం, దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నూతనకల్ మండల పరిధిలోని 13 గ్రామాలలో అన్నదాతలు కొనుగోలు చేసిన భూమి పట్టకాక ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీంతోపాటు ప్రభుత్వం నుండి రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులు కావడంలేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కోన్నారు. ఈ భూమలపై రైతులు కోర్టును ఆశ్రయించడంతో రెవెన్యూ అధికారులను దీనిని పరిశీలించి పట్టా చేయాల్సిందిగా న్యాయ స్థానం సూచనలు చేసిన అధికారులు మాత్రం మొద్దు నిద్రను వీడటంలేదని, ఎన్నిసార్లు రైతులు కార్యాలయాల చుట్టు తిరిగి తమ గోడును వెల్లగక్కిన, సంబంధిత అధికారులు పెడచెవిన పెడుతున్నారని, తమ న్యాయమైన భూముల పట్టాల కోసం జిల్లా వామపక్ష పార్టీలను ఆశ్రయించారని, దీంతో వామపక్ష సిపిఐ, సిపిఎం, ఎమ్‌ఎల్ పార్టీ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఈ నెల 6 తేదిన పెద్ద ఎత్తున మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇక్కడి అన్నదాతలకు న్యాయం జరిగేంతవరకు వామపక్ష పార్టీలు విడుతల వారిగా ఉద్యమం చేస్తామని, అప్పటికి రెవెన్యూ అధికారులు దిగిరాకుంటే, తెలంగాణ సాయుధ పోరాటం భూముల కోసం కొట్లాడిన ఈ నేల నుండే కమ్యూనిస్టు పార్టీలు మరోకసారి పోరటానికి సిద్ధపడతాయని హెచ్చరించారు. త్వరలో చలో హైదారాబాద్ సిసిఎల్ కార్యాలయం ముట్టడికి సంసిద్ధమవుతామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు తొట్ల ప్రభాకర్, బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, గంటా నాగయ్య, కందాల శంకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అధ్యక్షులుగా పిడమర్తి గాంధీ నియామకం



కోదాడ, సెప్టెంబర్ 02. (మనం న్యూస్): సంఘటితంగా ఉంటేనే సమస్యలను ఎదుర్కొనవచ్చు సమస్యలను పరిష్కరించుకోడానికి అవకాశం ఉంటుందని, అందుకోసమే యూనియన్ల ఏర్పాటు అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణం లోని మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, అధ్యక్షతన కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నియామక సమావేశాన్ని ఏర్పాటు చేసినారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పాల్గొని నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిడమర్తి గాంధీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏబీఎన్ టీవీ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్న గాంధీ గత దశాబ్దన్నర కాలంగా ఎలక్ట్రానిక్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ జర్నలిస్టు వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు.యూనియన్ లో పలు పదవులు నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా కృషి చేశారన్నారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,టీయూడబ్ల్యూజే హెచ్ 143 కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్,ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వి పూర్ణ చంద్రరావు, ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్, నందిపాటి వెంకన్న,కుడుముల సైదులు, మాతంగి సైదులు, గోపాల్, శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, షేక్ నజీర్, శ్రీహరి, సత్యరాజు రమేష్,మల్లయ్య,రామారావు, వేణుగోపాల్, గోపి, నరేష్, బుచ్చిరాములు, బసవయ్య, మహమూద్, దామోదర్, జి లక్ష్మీనారాయణ, హరీష్, అశోక్ రెడ్డి, శ్రీను, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

## ఆకతాయిలపై మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి



సూర్యాపేట టౌన్, సెప్టెంబ ర్ 02, మనం న్యూస్: మహిళ లను ఇబ్బందికి గురిచేసే ఆకతాయిలపై నిర్భయంగా పోలీసులకు పిర్యాధు చేయాలని డీఎస్పీ నాగభూషణం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డీగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు షీ టీమ్, మహిళల, విద్యార్థినిల రక్షణ చట్టాలు, సైబర్ మోసాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని, వారి రక్షణ కొరకు పోలీస్ వ్యవస్థ నిరంతరం పని చేస్తునే ఉన్నాయని, ఆపత్కాల సమయంలో ఏ క్షణంలోనైనా 100కు డయల్ చేయవచ్చునని, ఆపద సమయంలో పోలీసులకు తప్పకుండా సమచారాన్ని ఇవ్వాలని మౌనంగా ఉండకూడదని పేర్కోన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని, అదే స్థాయిలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, వీటి విషయంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే జిల్లా షీటీం నెం: 8712686056 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై బాలు నాయక్, ఎఎస్ఐ పాండునాయక్, హెడ్ కానిస్టేబుల్ జాఫర్, కానిస్టేబుళ్లు శివరామ్, సాయిజ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ సునీలా, సిబ్బంది యల్లయ్య, గోపయ్య, కృష్ణ, గురులింగం తదితరులు పాల్గోన్నారు.

## యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం పనులు ప్రారంభం

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం కోసం 2 ఏకరాల స్థలాన్ని కొనుగోలు చేశారని దాంట్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతాయని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ తెలిపారు. శనివారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కోసం దేశంలో వందల సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెద్ద సంస్థ అఖిల భారత యాదవ మహాసభ అన్నారు. యాదాద్రి జిల్లాలో అన్ని మండల కమిటీలు నూతనంగా నిర్మించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈనెల 6న గుట్ట లో నిర్వహించే యాదవ మహాసభ మండల కమిటీ సమావేశానికి గ్రామాల నుండి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయినఅయోధ్య యాదవ్, విద్యావంతుల వేదిక నాయకులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ,పెరబోయిన నర్సింహులు,యాదవ సంఘం నాయకులు ముక్కర్ల సతీష్ యాదవ్ ,బండ అనిల్ యాదవ్ ,ముక్కార్ల రాజశేఖర్ యాదవ్, బండ ప్రేమ్ యాదవ్ ,వల్లాల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 చెస్ పోటీలు



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 02, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర చెస్ ఆటలో పాల్గోనేందుకు ఎంపిక చేసేందుకు అండర్ 19 బాలబాలికలకు చెస్ ఆటను జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో చెస్ పోటీ లను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పిల్లల ఎదుగుదలకు, ఏకగ్రతకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని అని అన్నారు. శని, ఆదివారాలు ఈ ఆటలు నిర్వహించడం జరుగుంతుని పేర్కోన్నారు. విజేతలు రాష్ట్ర చదరంగం ఆటలో పాల్గోనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీష్ కూమార్, సాయికుమార్, లింగారెడ్డి, వెంకట మురళీ తది తరులు పాల్గోన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ



సూర్యాపేట. సెప్టెంబర్ 02. మనం ప్రతినిధి: మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భరోసా సెంటర్, ఎఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీల ఆధ్వర్యంలో మహిళా రక్షణ చట్టాల అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని చేసే చోట మహిళలకు దక్కాల్సిన గౌరవం సముచిత స్థానం కల్పించాలని, అలాగే వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా పిర్యాధు చేయాలని, దీనికోసం వేధింపుల నియంత్రణకు సంబంధించి రాష్ట్ర పోలీస్ మహిళ శిశు సంక్షేమం విభాగం ఆధ్వ ర్యంలో అన్ని ప్రభుత్వ విభాగాలలో షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కోన్నారు. అనంతరం నూతన పోలీస్ కార్యాలయానికి పాత కార్యాలయం నుండి పోలీస్ సామాగ్రి, కంప్యూటర్, ఫైల్స్, టెబుల్స్ అన్ని శాఖలను వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించా రు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, ప్రకాశ్, రవి, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## తహశీల్దార్‌కు యూత్ కాంగ్రెస్ వినతి




మునుగోడు, సెప్టెంబర్ 02. (మనం న్యూస్): మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారు మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని శనివారం రోజున తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఇంచార్జ్ మెరుగు రమేష్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, మందుల సైదులు, పాలకూరి మహేష్, బొమ్మగొని అనిల్, గోస్కొండ స్వామి, దుబ్బ దిలీప్, గోసుకొండ నరేష్, నాగరాజు, జిట్టగొని గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





మునుగోడు, సెప్టెంబర్ 02. (మనం న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ గ్రామ సహాయకుల గౌరవ వేతనం పెంచారని, గ్రామ రెవెన్యూ సహాయకులు, గ్రామ సంస్థ సహాయకులకు 30 శాతం పెంపుతో గౌరవ వేతనం పెరిగిన సందర్భంగా వివో ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఎంపిటీసీ ఇదా నిర్మల శరత్ బాబు, శివరాత్రి వెంకన్న, రెడ్డిమళ్ళ రామ్ శంకర్,ఐు అధికారులు, పోలోజి అహల్య,మేకల సునీత, సౌందర్య, తిరందసు తులసి, ఆవరీ రుక్మిణి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 02. (మనం న్యూస్): మండల కేద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంనదు జనసేన పార్టీ నియో జకవర్గ నాయకులు కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి వేడుకల సంబురాలు అంగరంగ వైబవొముగా నిర్వహించు కొన్నారు. ఈ సందర్భంగా కోట్రా గోవర్ధన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలంగాణలో అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ప్రకటించ డం చాలా సంతోషకరమని అన్నారు.అభ్యర్థులను నిలిపిన చోట వారి విజయానికి కృషి చేయాలని కోరుతూ,జనసేన పార్టీని గ్రామ గ్రామా న గడపగడపకు తీసుకెళ్లి పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానాలు పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించాలని కోరినారు. జనసేన పార్టీ బలోపే తానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కనకయ్య,జానీ భాష, భార్గవ్, మసూద్, భాష,తరుణ్, జనసైనికు లు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు

## మాతంగి సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన గజ్జెల కాంతం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల గ్రామానికి చెందిన మాతంగి సంపత్ ఇటీవల గుండె పోటుతో అకాల మరణం చెందగా, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, మాతంగి శంకర్, సిరిసిల్ల నర్సయ్య, సముద్రాల లక్ష్మణ్ తో పాటు నాయకులు, తదితరులు ఉన్నారు.

## గ్రామసభలో ఓటరు నమోదు



సిర్పూర్ (టి), సెప్టెంబర్ 02, (మనం న్యూస్): భారత ఎన్నికల సంఘం మరియు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు శనివారం ప్రత్యేక ఓటర్ల నమోదు దినోత్సవములో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి గ్రామ సభా నిర్వహించారు. గ్రామసభలో ఓటరు జాబితాను చదివి వినిపించడం జరిగింది. ఆర్.ఐ ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం రెండు రోజులు బూత్ స్థాయి అధికారులు తమ తమ పోలింగ్ కేంద్రం నందు ఉదయం నుండి సాయంత్రం వరకు హాజరై ఓటరు నమోదు కార్యక్రము నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట మహేష్, మండలకో ఆప్షన్ సభ్యులు ఖిజర్ హుస్సేన్, వార్డ్ సభ్యులు ఇఫ్ఫాత్ హుస్సేన్, మోహిజ్, నాయకులు కారం నాని, అస్లం, బి.ఎల్.ఓ లు మరియు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ వర్ధంతి... ఘన నివాళులు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలకపల్లి సంపత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు చెన్నబోయిన రవి, గ్రామ శాఖ అధ్యక్షులు జొన్న గడ్డల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కులు మల్లయ్య, జక్కుల కేశవులు, సూరం శ్రీనివాస్, నిరం జన్ రెడ్డి, మాడుగుల శ్రీనివాస్ రెడ్డి, చిన్నబోయిన రమేష్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మొండయ్య రవికుమా ర్, అమరేందర్ రెడ్డి, మాడుగుల కేశవరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు మద్దతు తెలిపిన రజక సంఘం



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా రెండవ సారి టికెట్ వచ్చిన సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ రజక సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో బాల్క సుమన్ కు మద్దతుగా ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.అనంతరం రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతో రామకృష్ణాపూర్ రజక సంఘం భవన నిర్మాణానికి స్థానిక లెనిన్ నగర్ లో రెండు గుంటల భూమితో పాటు భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారని, బీసీ బందు పథకంలో భాగంగా 18 మంది రజకులకు లక్ష రూపాయల చొప్పున లబ్ధి చేకూర్చారని తెలిపారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తిరుపతి, గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, రాజేశ్వరి, కొమురయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న బీజేపి ప్రభుత్వం

- మంత్రి కొప్పుల ఈశ్వర్‌తోనే ధర్మపురి అభివృద్ధి



వెల్గటూర్, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్పొరేటర్ లకు దొచిపెడుతుందని హిందుత్వ ముసుగులో బీజేపి నాయకులు బలహీన వర్గాల ఆడపిల్లల పై దాడులకు పాల్పడుతున్నారని కేంద్రంలో బిజెపిని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు గజ్జలకాంతం విమర్శించారు. శనివారం ఎండపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తెచ్చి రైతుల సంక్షేమాన్ని కాలరాస్తుందని, జీఎస్టీ పన్నులు, వంట గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల నడ్డి విరిస్తుందని, కార్పొరేట్ సంస్థలకు అందలం వేస్తూ అంబానీ ఆదానిలకు దేశ సంపదను దారాదత్తం చేస్తోందని మండిపడ్డారు. గుజరాత్ తో పాటు బీజేపి పాలిత రాష్ట్రాల్లో హిందుత్వ ముసుగులో బిజెపి నాయకులు ఆడపిల్లలను వేధింపులకు గురి చేస్తూ, విదేశాల కు విక్రయిస్తున్నారని ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం మొదలైనప్పుడు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నాడని, ఉద్యమ సమయంలో తాను కరీంనగర్ లో ఉద్యమం చేస్తుంటే అక్రమ మార్గంలో అరెస్టు చేయించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే సంక్షేమం సాధ్యమని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, .ధర్మపురి నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని,ధర్మపురి నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లం మల్లేశం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కల గంగారం, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ మద్దె వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, జిల్లా కార్యదర్శి మొకేన పల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పదండి లక్ష్మణ్,జగిత్యాల జిల్లా నియో జకవర్గ అధ్యక్షులు కోడిపెల్లి నరేష్ గ్రామ అధ్యక్షులు వడ్కాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# బాస్‌లకే బాస్ బల్దియాలో స్పెషల్ ఆఫీసర్

- పావులు కదుపుతూ ఏక చత్రాదిపత్యం
- అంబటి జోజిరెడ్డి




కరీంనగర్, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): స్మార్ట్ సిటీ కరీంనగర్ బల్దియాలో గుత్తాదిపత్యంతో కొంతమంది వ్యవహరిస్తున్నారని ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ పెత్తనం చెలాయించేందుకు ఎలాంటి వారినైనా వెనక్కి పంపిచేందుకు పావులు కదుపుతూ ఏక చత్రాదిపత్యం చెలాయిస్తున్న పరిస్థితి తయారైందన్నారు.కరీంనగర్ స్మార్ట్ సిటీ మునిసిపాల్ కార్పొరేషన్‌లోని అవినీతిని ఆధార పత్రాలతో బహిర్గతం చేశారు జోజిరెడ్డి. లాంగ్ స్టాండింగ్ రాజా అయిన ఆయన 10 ఏళ్లుగా వన్ ఆర్మీగా విధులు నిర్వర్తించేందుకు తప్ప తన పంచన మరోకరిని చేరనిచ్చేందుకు ఒప్పుకోకపోవడానికి కారణమేంటో అర్థం కావడం లేదన్నారు. పైగా అతని నిర్ణయాలకు అనుగుణంగానే బల్దియా పెద్దలు కూడా ముందుకు సాగుతుండడం కూడా విస్మయానికి గురి చేస్తోందన్నారు. ప్రజలకు సకాలంలో సత్వర సేవలందించాల్సిన శానిటేషన్ విభాగంలోనే ఈ పరిస్థితి ఉంటే ఎలా అని ప్రశ్నిరచారు. కరీంనగర్ కార్పోరేషన్‌లో ఐదుగురు శానిటరీ సూపర్ వైజర్లు, ఒక హెల్త్ ఆఫీసర్, పోస్టులు ఉన్నప్పటికీ ఇక్కడ అన్నీ పోస్టులు ఖాళీగానే ఉన్నాయన్నారు.జిల్లా కేంద్రంతో పాటు ఉత్తర తెలంగాణకు కేంద్ర బిందువుగా ఉన్న కరీంనగర్‌లో పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్న భ్రమలు కల్పిస్తున్నా బల్దియా యంత్రాంగం వ్యవహారమే ఇందుకు కారణమని ఆరోపించారు. హెల్త్ ఆఫీసర్ పోస్టు మంజూరీ అయినా దానిని భర్తీ చేయకుండా హెడ్ ఆఫీసులోని పెద్ద తలల సహకారంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారంటే కరీంనగర్ ప్రజలపై వీరికి ఏ పాటి మమకారం ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఒక వేళ ఎవరైనా ఇక్కడకు పోస్టింగ్ అయి వస్తే మాత్రం సోలో రోల్ పాటించే బాస్ కనుసన్నల్లో బ్రతకలేమని భావించి బదిలీ చేయించుకోవల్సిన పరిస్థితి తయారైందదన్నారు. ఈ శాఖకు సూపరింటిండెంట్ ఉన్నప్పటికీ ఆర్టీఐ దరఖాస్తులకు రిప్లైపై సంతకాలు కూడా ఈయనే చేస్తారంటే ఈయన చెప్పు చేతల్లో ఈ విభాగం ఏ స్థాయిలో చిక్కుకుందో అర్థం చేసుకోవచ్చన్నారు. 100 నుండి 120 మంది కార్మికులను నియమించుకున్నారు. వీరి పేరిట రూ. 20 లక్షల వరకు వేతనాలు డ్రా చేస్తూ వీరిలో కొందరిని కార్పోరేటర్లు, ప్రజా ప్రతినిధుల ఇండ్లలో పని చేయడానికో, కార్పోరేటర్ల వాహనాల డ్రైవర్లకో వినియోగించుకుంటున్నారని తెలిపారు. వాహనాల ట్రాకింగ్ సిస్టంను తొలగించి వాహనాలు నడిచినట్టుగా అడ్డగోలుగా డిజిల్ బిల్లులు పెడుతున్నా కట్టడి చేసే వారు లేరంటే కరీంనగర్ కార్పోరేషన్ లో ఏం జరుగుతోందో పాలకులకు అర్థం అవుతోందా.? ఉన్నతాధికారులు ఈ తతంగంపై దృష్టి సారిస్తున్నారా. అన్నదే మిస్టరీగా మారిపోయిందన్నారు. అంతేకాకుండా బల్దియా నిధులతో ప్రైవేటు చెత్త ట్రాక్టర్లలో డిజీల్ పోయించి ట్రాక్టర్ యజమానుల వద్ద కూడా ఈయన డబ్బులు వసూలు చేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. అర్హత లేకున్నా అసిస్టెంట్ కమీషన్ ఇంఛార్జి పోస్ట్ ను పొందిన సదరు అధికారి ప్రభావం ఏ సాయికి చేరిందంటే, 15వ ఆగస్టు నాడు ప్రభుత్వ యంత్రాంగానికి ఇచ్చే ఉత్తమ సేవల అవార్డు జాబితాలో ఆయన పేరు లేకున్నా ప్రత్యేకంగా పిలిచి మరి ఇచ్చారు. అంటే ఆయనపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ఉన్న ప్రత్యేక మమకారం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు.డ్యూటీకి రాకున్నా ఎందుకు రాలేదని ప్రశ్నించే సాహసం ఆయనపై అధికారి కూడా చేయడం లేదంటే ఆయనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పెద్దలు ఎవరో గమనించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్‌లో అధికారపార్టీలో కీలక భూమి కపోషిస్తున్న నాయకుల అండదండలు కూడా ఆయనగారికి పుష్కలం గా ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వింగ్, డిపార్ట్ మెం ట్ విజిలెన్స్, విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాలకు పంపిస్తాం అని అంబటి జోజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ జిల్లా అధ్యక్షుడు, కొక్కిరాల సత్యా రావ్, చొప్పదండి నియోజకవర్గం ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, ఏఐఎఫ్ బి చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్ కొక్కిరాల సత్యరావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

- ఆయన సంక్షేమ పథకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాయి
- మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు



పెద్దపల్లి, సెప్టెంబర్ 02, (మనం ప్రతినిధి): దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడని అని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు కొనియాడారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఇంత త్వరగా స్వర్గస్తులు కావడం చాలా భాధకరమని అన్నారు. పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. 108అంబులెన్స్, రెండు రూపాయలకే కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, మైనార్టీలకు రిజర్వేషన్ లాంటి ఇతర గొప్ప పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడని స్మరించుకున్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేరు కాంగ్రెస్‌పార్టీ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు భూషనవేని సురేష్‌గౌడ్, కౌనిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్‌రావు, శ్రీమాన్, మాజీ ఎంపిపి గోపగాని సారయ్యగౌడ్, సయ్యద్ మస్త్రత్, సర్వర్‌పాషా, బొంకూరి అవినాష్, బండారి సునిల్‌గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, రఫ్, వేముల రాజు, బొడ్డుపల్లి తిరుపతి, కొలిపాక శ్రావణ్, నల్లాల సురేష్, మసూద్, మేహరాజ్, అబ్బూ, హకీం, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ డా: బి. గోపి




కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాల ద్వారా పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూ పొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు.శనివారం కరీంనగ ర్ జిల్లా కేంద్రం కట్టరాంపూర్ లోని కాకతీయ పాఠశాలలో ఏర్పాటు చేసి న స్పెషల్‌క్యాంపేయిన్ ను కరీంనగర్ ఆర్డిఓ, తహసీల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా: బి. గోపి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడు తూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నాలుగు నియోజక వ ర్గాలకు చెందిన ఓటరు జాబితాను ప్రచురించగా, జిల్లాలో సవరణలు లే ని తుది ఓటరు జాబితాను రూపొందించడానికి నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపేయిన్ ల ద్వారా ఓటరు జాబితాలో ఫోటోలు సరిగా రానివాటిని సరిచేయడం, మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ , తప్పుల సవరణలను చే సుకోవడం గురించి బిఎల్ఓ లు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూ చించారు. అదే విధంగా పాఠశాలలోని 293, 294, 295 మరియు 296 పోలింగ్ కేంద్రాలలో 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓటర్ల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం ప రిదిలో జాబితా నుండి తప్పిపోయిన ఓటర్లను గుర్తించి తిరిగి నమోదు చేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కె. మ హేశ్వర్, తహసీల్దార్ నరేందర్, ఆర్.ఐ,బి ఎల్ ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



తొగుట, సెప్టెంబర్ 02, మనం న్యూస్: బీజేపి బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుక్కాపూర్ గ్రామ బీజేపి బూత్ అధ్యక్షులు చిక్కుడు కరుణాకర్ ముదిరాజ్, కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శాతాని రాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో చెరు కు శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం త మ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ ముడికె స్వామి, మాజీ ఎంపిటిసి పిట్ల సత్త య్య, తుక్కాపూర్, కాన్గల్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మేలు చేసే డ్రాగన్ ఫ్రూట్



మిరుదొడ్డి, సెప్టెంబర్ 02, మనం న్యూస్: ఆరోగ్యానికి అన్ని రకాలుగా మేలు చేసే పండు ఏదైనా ఉందంటే అది డ్రాగన్ ఫ్రూటే అని, అలాంటి ఫ్రూట్‌ను ఆర్గానిక్ డ్రిప్ సహాయంతో రెండు ఎకరాలలో సాగు చేసి ఆరు నెలల్లో క్రాప్ తీయడం జరిగింది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన కూచంగారి రాజయ్య తనకున్న ఐదెకరాల భూమిలో రెండెకరాలు ఏదైనా కొత్త రకమైన పంట వేయాలనే సంకల్పంతో ఆ రైతు డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలు నాటారు. రెండెకరాల భూమిని చదును చేసి సుమారు రూ. 19 లక్షలతో తనదైన శైలిలో డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతు రాజయ్య మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలు ఆంధ్రా నుండి తీసుకురావడం జరిగిందని, ఇచ్చిన రైతు కూడా ఆరు నెలల్లో క్రాప్ తీయలేదన్నారు. కానీ మొక్కలు నాటిన ఆరు నెలల్లోపే క్రాప్ తీసామన్నారు. ప్రభుత్వం తమలాంటి రైతులకు సబ్సిడీ పై రుణాలిస్తే మరింత ప్రోత్సాహంతో నూతన పంటలు వేసేందుకు ముందుకొస్తామన్నారు. డ్రాగన్ ఫ్రూట్స్ రక్తకణాలు పెరిగేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి తనకు సబ్సిడీ ద్వారా గానీ, రుణాలు గానీ అందిస్తే మరిన్ని అద్భుతమైన పండ్ల తోటలను పండించడం జరుగుతుందని తెలిపారు.

## రెండు రోజులు రైల్వేగేటు మూసివేత

సిర్పూర్ (టి), సెప్టెంబర్ 02, (మనం న్యూస్): సిర్పూర్, కాగ జ్‌నగర్ ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న రైల్వేగేటు మరమ్మత్తు పను లు జరుగుతున్నట్టు రైల్వేశాఖ అధికారులు సూచనల మేరకు రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్లు ఇన్చార్జి తహసీల్దార్ బి.లలిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం వేంపల్లి రైల్వేగేటు వద్ద క్రాసింగ్ లెవల్ పనులు జరుగుతున్నందున ఈ నెల 4వ తేదీ ఉదయం ఆరు గంటల నుండి 5వ తేదీ రాత్రి 11 గంటల వరకు సిర్పూర్ నుండి కాగజ్‌నగర్‌కు వెళ్లే మార్గంలో రైల్వేగేటు మూసివేయనున్నట్టు, ప్రయాణికులు గమనించి సహకరించాలని కోరారు.

## ఓటరు జాబితాలో పేర్లను సవరించుకోవలి

సిర్పూర్ (టి), సెప్టెంబర్ 02, (మనం న్యూస్): ఓటరు జాబితాలో తమ పేర్లను,చిరునామా, మార్పులు చేర్పులను సవరించుకోవాలని ఇన్చార్జి తహసీల్దార్ బి.లలిత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పోలింగ్ కేంద్రంలో గ్రామ పంచా యతీ సర్పంచ్,గ్రామపెద్దలు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తు లతో గ్రామసభ నిర్వహిస్తారన్నారు. ఫారం-6, 8 ద్వారా బిఎ ల్వోలు 'సేకరిస్తారన్నారు.

# కమనీయం శ్రీ రాఘవేంద్రుని మహా రథోత్సవం

- శ్రీ మఠంలో ఉత్తరారాధన వేడుకలు
- హెలికాప్టర్‌తో పూల వర్షం
- భక్త జన సంద్రంగా మంత్రాలయం





మంత్రాలయం, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : పవిత్ర తుంగా తీరంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా,శనివారం ఉత్తరారాధన వేడుకలు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్నికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా, స్వామి పూర్వావతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు వివిధ ప్రత్యేక పుష్పాలతో అలంక రించి ప్రత్యేక హారతి ఇచ్చారు. స్వామి వారిని శ్రీ మఠం నుంచి వేద సంస్కృతి పాఠశాల వరకు పల్లకీలో ఊరేగించి పూజలు చేశారు. అక్కడి నుంచి శ్రీ మఠం చేరుకున్న శ్రీ ప్రహ్లాద రాజుకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు వసంతోత్స వం నిర్వహించి రంగులు జల్లుకున్నారు. అనంతరం స్వామి వారిని మహా రథంపై ఉంచి అశేష భక్త జన కోలాహలం మధ్య, మహిళా భక్తుల భజనా కీర్తనలు, నత్యాలు, యువకుల వివిధ విన్యాసాలు, భక్తుల వివిధ వేషధారణలు, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ జయె రాఘవేంద్ర అంటూ గగన వీధిలో నుంచి హెలికాప్టర్ తో పూల వర్షం కురిపిస్తూ, అశేష భక్తుల హర్ష ద్వనుల మధ్య పుర వీధుల్లో ఊరేగుతూ, శ్రీ రాఘవేంద్ర కూడలి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరిగి మహా రథోత్సవం శ్రీ మఠం చేరుకుంది. మహా రథోత్సవం సందర్భంగా మంత్రాలయం భక్త సంద్రంగా మారింది. మహా రథోత్సవం తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు తండోపతం డాలుగా తరిలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పీఠాధిపతుల పూర్వస్రమ తండ్రి రాష్ట్ర పతి అవార్డు గ్రహీత, పండిత కేసరి,పూర్వస్రమ పుత్రుడు అప్రమేయ, శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజా చార్, ద్వారపాలక అనంతాచార్, ప్రకాష్ స్వామి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్ది జయ తీర్థాచార్, జే. ప్రహ్లాద గిరి స్వామి తదితర మఠం అధికారులు, పండితులు, అర్చకులు, సిబ్బం ది, భక్తులు పాల్గొన్నారు.



## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




తొర్రూరు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): ఆరోగ్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని చర్లపాలెం సర్పంచ్ సట్ల నాగలక్ష్మి తెలిపారు.శనివారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో మహిళల ఆరోగ్య సమస్యలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. గురుకుల పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించడం లేదని, శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖత్, సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్, మోయిన్ పాషా, రాజేష్, సెంటర్ మేనేజర్ యెల్లు రమ, మండల కోఆర్డినేటర్ మద్దెల రమ ప్రతినిధులు శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కౌతాళం, సెప్టెంబర్ 02, (మనం న్యూస్ ): జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న అని జన సైనికులు తెలిపారు.ఈ కార్యక్రమం జనసేన పార్టీ సహకారంతో చేయడం జరిగిందని ఈ రక్త దాన శిబిరంలో చాలా మంది సభ్యులు పాల్గొని రక్తం ఇవ్వడం జరిగింది. పార్టీ ఆదేశాల బట్టి పవన్ కళ్యాణ్ సూత్రాల ద్వారా అభిమానంతో ఈ మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందకరం అని నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మన్న కౌతాళం మండల అధ్యక్షులు రామాంజనేయులు మరియు తోవి జనసైనికులు సుమిత్ర, రాజేష్, ఆనంద్, విరప్ప, మర్రి స్వామి, శివ, సురేష్, మాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరం జన సైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్

- మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



నందికొట్కూరు ప్రతినిధి, ఆగస్టు 02, (మనం న్యూస్) : ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చేసి వాటిని అమలు చేసి రాష్ట్రంలో ప్రజలకు రైతన్నలకు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాల్లో అభివృద్ధి చేసి నేడు రాష్ట్ర ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నంది



కొట్కూరు మాజీ శాసనసభ్యులు లబ్బి వెంకటస్వామి పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే నందికొట్కూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లబ్బి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కర్నూల్ రహదారిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్సార్ అంటూ నివాళులర్పించారు. అనంతరం నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చేసి వాటిని అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా రాష్ట్రాన్ని దేశంలోని నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహనీయుడు అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిర్మించి ఎడారిగా ఉన్న ప్రాంతాలను సస్యశ్యామలంగా మార్చిన మహనీయుడు డాక్టర్ వైయస్సార్ అన్నారు నేడు రాష్ట్రంలో రైతన్నలు పచ్చని పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలంటే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు మన్సూర్ భాష,నందికొట్కూరు ఎంపీపీ మురళీకష్ణ, ఓంకార్ రెడ్డి రెడ్డి, జూపాడుబంగ్లా సహకార సొసైటీ చైర్మన్ వై వి రమణ, వైకాపా వార్డుల ఇన్చార్జిలు మందడి రవీంద్రారెడ్డి, వి ఆర్ శ్రీనివాసులు, పాతకోట రమేష్, శేఖర్, కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, లాలు మోహన రవిశంకర్, వరప్రసాద్, వైకాపా నాయకులు సగినెల అచ్చన్న, మారుతీ నగర్ ఏసన్న, నాగరాజు, శేఖర్, శ్రీ నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి



పత్తికొండ సెప్టెంబర్ 02, మనం న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమం త్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి14 వ వర్ధంతి పత్తికొండ పట్టణంలో వైఎస్ ఆర్సీపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు శనివారం పట్టణంలో పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపిపి. నారాయణదాసుల ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి జోహార్లు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పని చేసిన రోజులలో ఎంతో పేరు ప్రఖ్యాత తీసు కొచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రె డ్డిదే అని అదే బాటలో తనయుడు ఎపి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే బాటలో పయనిస్తున్నారని అన్నారు.

## రైతు బాంధవుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి



కోసిగి,సెప్టెంబర్ 02, మనం న్యూస్ : మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల ఇంచార్జ్ మురళి రెడ్డి ఆధ్వర్యంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి వేడుకలు కోసిగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి మండల కేంద్రంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నందు ముందుగా వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్సిపి నాయకులు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని అభివద్ధి పథంలో తీసుకొని రావటానికి శాయశక్తులా కష్ చేసి అభివద్ధి పథంలో నడిపించే వాడని రైతులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరు లబ్ధి చేకూర్చేలా చూశారని ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్కరు కు వైద్యం అందేలా చూశారని, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నీటిని వధా చేయకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతులకు పంటలకు నీరు అందజేయటం ,ఉచిత విద్యుత్ ఇచ్చిన మహనేత అని జిల్లాల పట్టణాల గ్రామాలకు త్రాగునీరు అందించడంతో పాటు, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వాహనాలను ప్రజల అవసరాలకు ఏర్పాటు చేసిన మహనీయుడు అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనులే నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని ఎప్పటికీ ఆయన ప్రజా బంధువుగా నిలిచిపోతారన్నారు. తండ్రి బాటలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా రెట్టింపు ఉత్సాహంతో పాలన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు నాడిగేను నరసింహులు, మండల కన్వీనర్ బెటన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి దళవాయి మంగమ్మ, జగదీష్ స్వామి,నాడిగేని నాగరాజు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బుల్లి నర్సింలు, సొకత్ ఆలి, వైఎస్ ఆర్సిపి పార్టీ శ్రేణులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివి

- కొత్త కాపు మధుసూదన్ రెడ్డి



దేవనకొండ, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెర్నేకల్ గ్రామంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం అధికారంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యన పేద ప్రజలకు ఆకలిని తీర్చడం కోసం 2 రూపాయలకు కిలో బియ్యం,రైతును రాజును చెయ్యడానికి ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడం ,చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పూర్తి రియంబర్సమెంట్ ఇవ్వటం జరిగిందన్నారు. మహిళలకు ప్రతి ఇంటిలో ఎందరు అర్హులు ఉంటే అందరికీ పెన్షన్లు, ప్రత్యేకంగా మహిళలకు అభయ హస్తం పెన్షన్లు, ప్రతి పేదవాడికి జీవిత బీమా కల్పించడం జరిగిందన్నారు. పేదవాడికి వైద్యం కోసం ఆరోగ్య శ్రీని అందుబాటులోకి తెచ్చి పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు.108 ద్వారా ప్రజలను అత్యవసర పరిస్థితుల నుండి కాపాడి ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో తనయుడు వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత రాష్ట్రా ముఖ్యమంత్రి కూడా చెరగని ముద్ర వేసుకుంటూ ముందుకు నడిపిస్తున్నారున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర, మరియు వైసి పి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం

- వేదావతి ప్రాజెక్టును నిర్మించండి
- నియోజకవర్గంలో రోడ్ల అధ్వానం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ






ఆలూరు, ఆగస్టు 02 మనం న్యూస్: : రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, గుజరాతీలకు దోచిపెడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ చేపటిన బస్సుయాత్ర శనివారం ఆలూరు పట్టణానికి చేరుకుంది. ముందుగా పట్టణంలో నిర్వహించిన బస్సు యాత్ర రోడ్ షోలో బైక్ ర్యాలీ, గురవయ్యల నత్యం, ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దొంగల ముఠాగా ఏర్పడి, ఇసుక, భూకబ్జా, మైనింగ్, మద్యంపై వచ్చిన దోపిడీ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెసకు చేరుతోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజల నుండి దోచుకున్న సొమ్మును తిరిగి సంక్షేమం పేరుతో వారికే ఇస్తున్నారని, మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలుగా దోచుకొని దాచుకోవడానికే వారు పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు. ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును సిపిఐ పోరాడి సాధిస్తే మంత్రి జయరాం నిర్మించడంలో విఫలమయ్యాడన్నారు. కాంట్రాక్టర్ చేసిన పనులకు డబ్బులు కూడా చెల్లించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని ఇది రైతు ద్రోహి ప్రభుత్వం అన్నారు. ఆలూరు రైతులకు, ప్రజలకు వేదావతి ప్రాజెక్టు ఒక కలగా మారిందన్నారు. నాకున్నాడు మొగుడు అన్నట్లు పేరుకే మంత్రి జయరాం అని, డోన్ మంత్రి బుగ్గన రాజారెడ్డి నియోజకవర్గంలో రోడ్లు, నీళ్లు, మల్టిస్పెషాలిటీ ఆసుపత్రులు, అలాగే 8 కోట్లతో గెస్ట్ హౌస్ లు నిర్మిస్తుంటే మన మంత్రి జయరాం నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. అభివద్ధి కోసం పాటుపడాలన్నారు. హోళగుంద మండలంలో రోడ్లు బాగలేవని ఆర్టీసీ బస్సులు నిలిచిపోయిన చరిత్ర మంత్రికే దక్కిందన్నారు. సామాన్యులకు రక్షణ కవచంగా ఉండే ఎర్రజెండా ను ఆలూరులో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేస్తున్నామని సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేశు, పి.రామచంద్రయ్య, ఏపీ మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్రబాబు, లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శివారెడ్డి, జాన్సన్ బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శేఖర్, ఏపీ ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, పెంచలయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మునెప్ప, రసూల్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, భాస్కర్, రామకృష్ణారెడ్డి, విరుపాక్షి, భూపేష్, ఏఐవైఎఫ్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు కారుమంచి, శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షబ్బీర్ భాష, సోమన్న, ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు, మారెప్ప, నరసరావు, వివిధ మండలాల ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## పెంచిన నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు తగ్గించాలి

గోనెగండ్ల,సెప్టెంబర్ 2 (మనం న్యూస్): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను, పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం గోనెగండ్ల లోనీ ఒకటవ, రెండవ, మూడవ,నాలుగవ గ్రామ సచివాలయాల్లో పంచాయతీ అధికారులకు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యం డి ఆనంద్ బాబు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలను రెండింతలు మూడింతలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిందనీ అన్నారు. పెంచిన ధరలను అదుపు చేయడంలో కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. రాష్ట్రంలో కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై మరింత భారం వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, గ్రామస్థాయిలో త్రాగు సాగునీటి సమస్యలు పరిష్కరించాలని, అలాగే పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే వంట గ్యాస్ రూ 400 రూపాయలకు అందించాలన్నారు.ధరల నియంత్రణ కోసం స్థిరీ కరణ నిధిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనం తక్షణ విడుదల చేయాలన్నారు.రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్ల బిగించడానికి వెనక్కి తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 4న గొనేగండ్ల లోని ఎంపిడిఓ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దండు కాజా,నాయకులు బి. కరుణాకర్, మారేష్, ఈశ్వరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

పత్తికొండ, సెప్టెంబర్ 2 మనం న్యూస్: దివం గత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వైఎస్ ఆర్సిపి పార్టీ జిల్లా నాయకులు పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం డా క్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి14వ వర్ధంతి సందర్భంగా పత్తికొండ పట్టణములో చక్రాల రోడ్డు నందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చే శారని ముఖ్యంగా పేద ప్రజలకు విద్య .వైద్యం ఉచితంగా కల్పించారు అలాగే ఇల్లులేని నిరుపేదలకు ఇంటి సౌకర్యం కల్పించర న్నారు పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో మహానుభావుడిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. శ్రీ శారద వద్ధాశ్రమం నందు వ ద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేలకొండపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి, పాండవుల దేవాలయ ప్రతిష్ట

- హాజరైన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి
- 5000 మంది భక్తులకు అన్నదానం



నేలకొండపల్లి, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): నేలకొండపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి, శ్రీ పాండవుల దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనలో అన్ని కులాలు, మతాలు, వర్గాల ప్రజల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపారన్నారు. రానున్న ఎన్నికల్లో మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాటమరాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. రాజేశ్వరపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కంటమహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు నేలకొండపల్లి ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి,కోటి సైదారెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, దండా పుల్లయ్య, జటంగి చంద్రమ్మ, రేగూరి శ్రావణ్ కుమార్, గొలుసు రవి, కొండ కనకప్రసాద్, పిట్టల వీర భద్రం, వెంకన్న, నరసింహారావు, గడ్డం లక్ష్మయ్య, బల్లి వీరయ్య, వెంకన్న, బాసరబోయిన శ్రీను, మామిడి శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## గడప గడపకూ కాంగ్రెస్ ప్రచారంలో జెడ్పీ చైర్మన్ కోరం

- మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డుల్లో పర్యటన



ఇల్లందు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శనివారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 12,13వ వార్డుల నందు గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టడం తధ్యమని, ఆడబిడ్డలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్యం, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, ఒకే ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ ఐదు వేల రూపాయలు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ వర్కర్లు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, బాధితులు, డయాలసిస్, పైలేరియా బాధితులకు చేయుతగా నెలకు నాలుగు వేల రూపాయల పింఛన్ల పంపిణీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఎదల్లపల్లి అనసూర్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లి రామారావు, వెంకటనారాయణ, ఇమామ్, నీలపు రమేష్, మహిళా నా యకురాళ్ళు మడుగు వెంకట లక్ష్మి, బానోత్ శారద,మధారమ్మ, చెంచమ్మ, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస రావు, పెద్దినేని హరినాథ్ బాబు,అమృతం కౌశిక్, పెద్దినేని హరినాథ్ బాబు, కుంటా రాజు, అజ్జు, సర్పంచులు పాయం లలిత,కల్తీ పద్మ, పాయం స్వాతి, ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, గందే సదా నందం, ఆముదాల ప్రసాద్, ఎరసంగి వెంకన్న, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, భూక్యా శంకర్, పత్తి రంజిత్, ఉల్లంగి సతీష్, పాయం ఆంజనేయులు, శెట్టి రవి,శివరాత్రి ఎల్లయ్య, సప్పిడి ప్రవీణ్, మున్నా, నాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బీసీ కుటుంబానికి బీసీ రుణాన్ని మంజూరు చేయాలి

- బిసి జెఏసి పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు పాగర్తి సుధాకర్




నేలకొండపల్లి, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : అర్హులైన ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వం బీసీబందు కింద లక్ష రూపాయలు రుణాన్ని తక్షణమే మంజూరు చేయాలని బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కొత్తకొత్తూరులో ఆఇ పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశం అన్నవరపు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆఇలకి ఇచ్చే లక్ష రూపాయలు ఋణాలు రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ కేంద్రంలో ఆఇ భవన్ ఏర్పాటు చేయాలనీ, అర్హులైన ఆఇ లకు గృహలక్ష్మి పథకం కింద 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తోగిటి నాగచారి, తుడిమల్ల ఉపేంద్రచారి, కొత్తపల్లి వెంకటేష్, కందరబోయిన గోపి, బొమ్మ సత్యనారాయణ, దేవరశెట్టి రాము, నిమ్మల వెంకన్న, పిట్టల సూరి బాబు, కంది రామకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 02, (మనం బ్యూరో) : ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కొనిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే సానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిన్ డేను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓలు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏ లు బిఎల్ఓ లుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓలకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా సెక్టార్ అధికారి బాలాజీ, బిఎల్ఓలు, అధికారులు తదితరులు వున్నారు.

### ఇక బోధన సులభతరం..

బోధన సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో అధునాతన ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్‌లను ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ ల



ఉపయోగాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు సులభ బోధన, విద్యార్థులకు త్వరగా అర్థం అయ్యేలా ప్రభుత్వం ఐఎఫ్‌పిలను 8, 9, 10 తరగతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 115 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10 తరగతులకు పాఠశాలకు రూ. 10.58 లక్షలు వెచ్చించి 3 చొప్పున ఐఎఫ్ టి లను సరఫరా చేసినట్లు ఆయన అన్నారు. బోధన ఐఎఫ్‌టిలపై చేపట్టి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# కమీషన్ల కాంతారావుకు చెక్ పెట్టాలి

- సెప్టెంబర్ 4 నుండి గడపగడపకు కాంగ్రెస్
- సార్వత్రిక ఎన్నికల్లో రేగాను ప్రజలు ఓడిస్తారు..
- నిజమైన పేదలకు దళిత, బీసీ బందు అందులేదు
- మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నందు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పినపాకనియోజకవర్గం శాసనసభ్యుడికి దోచుకోవడం దాచుకోవడం అదే తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఈ కమిషన్ల కాంతారావును ఓడించి చెక్ పెట్టాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్యం అపహాస్యమైందని భూకబ్జాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. పాయం వెంకటేశ్వర్లు తన హయాంలో రైల్వే కూనవరం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు 5 సంవత్సరాలు పాలనలో ఇంకా పూర్తి కాలేదని తెలియజేశారు. నియోజకవర్గ మొత్తంలో ఇసుకలో వాటా తీసుకోవడం, దళిత బంధు అర్హులకు కాకుండా పినపాక నియోజకవర్గం కాంతారావు అనుచరులు వారి భజన బ్యాచ్ అయిన వారికి ఆస్తులు భూములు కార్లు ఉన్నవారికి దళిత బందు ఇచ్చుకుంటూ పోయారని, అర్హులకు అందలేదని తెలిపారు. బీసీ బందు మైనార్టీ బందులో కూడా 10000 నుండి 20వేల వరకు కమిషన్ తీసుకొని మంజూరు చేస్తున్నట్లు ఆధారాలతో సహా తన దగ్గర ఉన్నాయన్నారు. తన హయాంలో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇంకా పేదలకు అందకుండా ఆ గృహాల చుట్టూ పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయని విమర్శించారు. నియోజకవర్గంలోని మణుగూరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక ఇద్దరు పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తుల వ్యవహరిస్తున్నారని అది కూడా నా దృష్టికి వచ్చిందని, వారి మీద అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున గడపగడపకు కాంగ్రెస్ ఈనెల 4వ తారీఖున మొదలుపెట్టి వరంగల్‌లో ఇచ్చినటువంటి డిక్లరేషన్, చేవెళ్లలో ఇచ్చినటువంటి ఎస్టీ, ఎస్సీ డిక్లరేషన్ ప్రజల వద్దకు తీసుకెళ్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఏఐసీసీ నిర్ణయించిన అభ్యర్థికి అందరం కలిసి గెలిపించుకుంటామన్నారు. స్థానిక శాసనసభ్యులు తన సొంత మండలంలోని ఇద్దరూ డెంగ్యూ బారిన పడి చనిపోయారు. ఇలా ఆరోగ్యపరమైన చర్యలు తీసుకోవడంలో కాంతారావు ఫెయిల్ అయ్యారని విమర్శించారు.

# బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం

- 50 కుటుంబాలను సాదరంగా ఆహ్వానించిన రేగా
- బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని వెల్లడి



మణుగూరు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదర్శ్ నగర్ మామిడి తోట ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 50 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు .వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రజలు విశ్వసిస్తున్నారని, రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్‌దే అధికారమని అన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, పాత కొత్తని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. 22 ఏండ్ల చరిత్ర ఉన్న బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తోందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు బీడు భూములన్నీ సస్యశ్యామలమవుతున్నాయని చెప్పారు. రైతుబంధు, రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్ వంటి విప్లమాత్మక పథకాలు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, గ్రామాలలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో మూడోసారి ముచ్చటగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలని సూచించారు.

# రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించండి

- ప్రజల ప్రయాణ కష్టాలపై స్పందించదా..?
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02, (మనం ప్రతినిధి): కొత్తగూడెం, మణుగూరు స్టేషన్ల నుంచి రద్దు చేసిన నాలుగు రైల్వే సర్వీసులను తక్షణమే పునరుద్ధరించి ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. భద్రాచలం రోడ్, కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి రద్దు చేసిన సింగరేణి, విజయవాడ, డోర్నకల్, కాజీపేట రైళ్ళను పునరుద్ధరించడంతో పాటు తిరుపతి, కొవ్వూరు రైల్వే సర్వీసులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిదిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ రైళ్ల రద్దుతో సింగరేణి కార్మిక కుటుంబాలు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవర్గాలు, సామాన్యులు, పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రైళ్ల రద్దు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని విమర్శించారు. రైళ్ల రద్దుపై ఈ ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. రైళ్లను, రైల్వే స్టేషన్లను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్న కేంద్రం వాటిని అభివృద్ధి చేయడంలో శ్రద్ధలేదన్నారు. కరోనా సాకుతో వందలాది రైల్వే సర్వీసులను రద్దు చేసి ఇప్పటికీ ఆ రద్దును కొనసాగిస్తుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. కేంద్రంతో లాలూచి పడి, స్వప్రయోజనాలకోసం మోడీ ముందు మోకరిల్లుతున్నారే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి సింగరేణి, విజయవాడ, ఖాజీపేట, డోర్నకల్ తదితర రైళ్ళను రద్దు చేసి నెలలు గడుస్తున్నప్పటికి ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. భద్రాచలం రోడ్ స్టేషన్ ద్వారా రైల్వే శాఖకు బొగ్గురవాణా, ప్రజారవాణా ద్వారా ఏడాదికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం సమకూరుతోందని, పెద్ద మొత్తంలో ఆదాయం దండుకుంటున్న రైల్వే శాఖ స్టేషన్ అభివృద్ధి, రైళ్ళ పునరుద్ధరణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైళ్ళను పునరుద్ధరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం రైల్వే అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కె.జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, గనిగండ్ల వీరస్వామి, భూక్య శ్రీనివాస్, ఎస్.కె.ఫహీమ్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, చింతాల రాజు, పోగుల కోటేశ్వర్రావు, పొరెడ్డి శ్రీనివాసరెడ్డి, సందెబోయిన శ్రీనివాస్, అబ్బులు, విజయలక్ష్మి, షాహీన్, ఖయ్యూమ్, షమీమ్, బాగం మహేశ్వర్రావు, బత్తుల నాగరాజు, నర్సింహారావు, కత్తెర రవీందర్, కొచ్చెర్ల జోసఫ్, రాచర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

- జూనియర్ సివిల్ జడ్జ్ టి.కార్తీక్ రెడ్డి



మధిర, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): ఈ నెల తొమ్మిదో తారీకుజరగబోయే జాతీయ మెగా లోకదాలతో భాగంగా మధిర జూనియర్ సివిల్ జడ్జి టి కార్తీక్ రెడ్డి అధ్యక్షతన క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ మీటింగులో 9వ తేదీన జరగబోయే మెగా లోకాదాలతో విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీస్ అధికారులు, న్యాయవాదులతో విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టీ కార్తీక రెడ్డి మాట్లాడుతూ మెగా లోకాదాలత సద్వినియోగం చేసుకొని కక్షిదారులతోపాటు, వాది ప్రతివాదులు తమ కేసులను రాజీపరచుకొని సుఖవంతమైన జీవితాన్ని అనుభవించ ఉంచవలెనని న్యాయమూర్తి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి ఎంఏ రెహమాన్, మధిర సీఐ జె వసంత కుమార్, వైరా సీఐ ఎన్.సాగర్, ఎర్రుపాలెం ఎస్ఐ ఏం. సురేష్, బోనకల్ ఎస్ఐ సాయికుమార్, రూరల్ ఎస్ఔ రఫీ, మధిర టౌన్ ఎస్ఐ రాజేష్, వైరా ఎస్ఐ మేడాప్రసాద్, తల్లాడ ఎస్ఐ పి. సురేష్, ఎక్సైజ్ ఎస్ఐ శార్వాణి, వైరా ఎక్సైజ్ ఎస్ఐ కిరీటితో పాటు ఏపిపిలు నాగలక్ష్మి, జె. భద్రయ్యతో పాటు న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కావూరి రమేష్, కె. విజయ్ కుమార్, ఎం. సతీష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న ఐటీడీఏ పీవో

భద్రాచలం, సెప్టెంబర్ 02, ( మనం న్యూస్): శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ వారి కుటుంబ సభ్యులు శనివారం నాడు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన పీవో కుటుంబ సభ్యులను దేవస్థానం ఏఈఓ శ్రవణ్ కుమార్, అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. పీవో కుటుంబ సభ్యులను ముందుగా బలపీఠం వద్ద ప్రత్యేక దర్శనం చేయించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మీతాయారమ్మ వారిని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి స్వామి వారి పట్టు వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్ అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై వనమా సమీక్ష

- హాజరైన పాల్వంచ, కొత్తగూడం మున్సిపల్ శాఖాధికారులు



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02, (మనం ప్రతినిధి): కొ త్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అదికారులను హెచ్చరించారు. తెలంగాణ నగర్‌కు విద్యుత్ సర ఫరా విషయంపై ఎలక్ట్రికల్ అధికారులతో ఎమ్మెల్యే వనమా చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో కొత్తగూడెం కమిషనర్ రఘు, పాల్వంచ కమిషనర్ స్వామి, మున్సిపల్ డీఈలు రవి, మురళి, పాల్వంచ ఎలక్ట్రికల్ డి ఈ నందయ్య, ఏడిఈ లక్ష్మణ్, ఏఈలు రాంబాబు, సాహితీ, మరియు మున్సిపల్ అధికా రులు పాల్గొన్నారు.

# పక్క రాష్ట్రం మహారాష్ట్రలో రైతుకంట రక్తకన్నీరు

- తెలంగాణ రైతన్నల కళ్ళల్లో మాత్రం ఆనందం తాండవిస్తోంది
- బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్



బోధన్. సెప్టెంబర్ 02. (మనం న్యూస్): తమ పాలనలో దేశానికి మంచి రోజులు వచ్చాయని గొప్పలు చెబుతున్న బిజెపి పాలకులు బిజెపి ప్రభుత్వం ఉన్న పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో రైతుల చేత రక్త కన్నీరు పెట్టిస్తున్నారని, అదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతన్నల కళ్ళల్లో ఆనందం తాండవిస్తుందని రైతన్నలు ఈ తేడా గమనించాలని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడారు.తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు లక్షలాది కోట్ల రూపాయల లబ్ధి సంక్షేమ పథకాల రూపంలో చేకూర్చి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గొప్పగా చెప్పుకోవడానికి కనీసం ఒక్క పథకం కూడా లేని కాంగ్రెస్,బిజెపి పార్టీలు తెలంగాణలో అధికారం కోసం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని అన్నారు. తమ రాష్ట్రంలో కేవలం 200 పెన్షన్ ఇస్తున్న పార్టీలు తెలంగాణలో మాత్రం 4వేల పెన్షన్ ఎలా ఇస్తాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయానా రైతు కావడంతో రైతుల బాధలు తెలుసు కాబట్టి రైతులకు అత్యవసరమైన మౌలిక సదుపాయాలు ఉచితంగా 24 గంటల కరెంటు,గిడ్డంగులు,పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి నేరుగా రైతు ఖాతాలలో డబ్బులు వేసి రైతులు తలెత్తుకొని బతికేలా చేశారని అన్నారు.అంతేకాక రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలతో రైతులు అప్పుల పాలు కాకుండా కడుపులో పెట్టి చూసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇంత చేస్తుంటే ప్రతిపక్షాలు కళ్ళు ఉండి కబోదుల్లా మాట్లాడుతున్నారని అన్నారు. వందలాది ఎకరాలు ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధు డబ్బులు తీసుకోవడం లేదా అని అన్నారు.

**బిజెపి నాయకులపై సెటైర్లు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి కితాబు....**

పాపం బోధన్ బిజెపి నాయకుల ఫిఫ్టీ ఫిఫ్టీ ఆశ చూస్తే బాధగా ఉందని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బోధన్ బిజెపి టికెట్ ఎవరికి వరిస్తుందో తెలియని అయోమయం లోపల ఉన్న, పైకి మాత్రం టికెట్ ఎవరికి వచ్చిన కలిసి పని చేస్తామని మేకపోతు గాంభీర్యంతో ఉన్నారని వారిని చూస్తే జాలిగా ఉందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.. బిజెపి, కాంగ్రెస్ నాయకులు వందలాది ఎకరాల భూమికి లక్షలాది రూపాయలు రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతూ కేసీఆర్ ను విమర్శిస్తున్నారని అన్నారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే రైతుబంధు ద్వారా పొందిన లబ్ధిని తిరిగి పేదవారికి పంచాలని సవాల్ విసిరారు.బిజెపి నాయకుడు మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతున్నా డని వీరి చిట్టా మొత్తం తన దగ్గర ఉందని త్వరలోనే వీరి బండారం మీడియా ద్వారా బట్టబయలు చేస్తానని అన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తన హయాంలో బోధన్ నియోజకవర్గ మైనారిటీల కోసంచాలా చేశారని సుదర్శన్ రెడ్డిని ఈ విషయంలో మెచ్చుకోకుండా ఉండ లేక పోతున్నానని కితాబిచ్చారు.

**సొంత పార్టీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్....**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు బీసీ బంధు, మైనారిటీ బంధు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారుల నుండి తమ పార్టీ నాయకులు కొంతమంది డబ్బులు ఆశించడం తన దృష్టికి వచ్చిందని ఇలాంటి పనులను తాను క్షమించబోనని అన్నారు. నాయకులు ఎంతటి వారైనా ఇలాంటి చర్యలు తన దృష్టికి వస్తే పార్టీ నుండి సస్పెండ్ చేసి,అవసరమైతే వారిపై పోలీసు కేసు పెట్టించడానికి కూడా వెనుకాడనని హెచ్చరించారు. కార్యకర్తలు తమ అస్తిత్వానికి పెద్దపీటవేయాలని ఇలాంటి చిల్లర పనులు చేసి పార్టీ పరువును, తన పరువును తీసి పార్టీకి చెడ్డ పేరు తేవద్దని ఘాటుగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయ్, డిసిసిబి డైరెక్టర్ గిర్ధవార్ గంగారెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, బోధన్ తహసిల్దార్ గంగాధర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్,బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం,పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఎన్ఆర్ఐ బాబా, సాలూర్ సర్పంచ్ వెకార్ పాష,మౌలానా,బోధన్ పిఏసిఎస్ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్, ఎడపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీరామ్,ఎంపీటీసీలు వనజ, పద్మ, అల్లె జనార్ధన్ నియోజకవర్గ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



తొర్రూరు, సెప్టెంబర్ 02. (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తొర్రూరు మాజీ వార్డు సభ్యుడు జంజీరాల మనోహర్- శ్రావణి దంపతులతో పాటు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగ పంపెందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నేటి వరకు గ్రామాలలో వైద్య విద్య రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు చెవిటి సధాకర్, చిత్తలూరి శ్రీనివాస్, బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి, కుశాల్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన పోస్ట్ మాస్టర్‌కు సన్మానం

భీంగల్, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): తెలంగాణ సర్కిల్‌లో తపాలా శాఖ ద్వారా ఖాతాల ఓపెనింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎస్కె. అప్సర్ ను శాలువా తో సన్మానించారు. భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తపాలా శాఖ ద్వారా తెలంగాణ సర్కిల్ లోనే ఎక్కువ మొత్తం లో పొదుపు ఖాతాలను ఓపెన్ చేయించారు. ఈ మేరకు ఆర్మూర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ను తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే. ప్రకాష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్‌ను అభినందించారు. పూల మాల, శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ లో భాగంగా పోస్టల్ డెలివరీ, నగదు బదిలీ, కొత్త ఖాతాల ఓపెనింగ్, ఇన్సూరెన్స్‌తో పాటు తపాలా శాఖ ద్వారా అందజేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరిండెంట్ ఎన్. అనిల్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్మూర్ సురేఖ, ఆర్మూర్ హెడ్ పోస్ట్ మాస్టర్ అజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గులాబీ బాస్ రూటే వేరు

- గులాబీ బాస్ వ్యూహం మార్చారు.
- ఎక్కడి నుంచి పోటీ చేస్తాడు బాస్..?
- ప్రతిపక్ష పార్టీల నాయకులలో ఆందోళన.


నిజామాబాద్/కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 02. (మనం న్యూస్): గులాబీ బాస్ రూటే వేరు. ఎప్పుడు ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తెలియని విధంగా ఉందని ప్రతిపక్ష పార్టీల నాయకులలో రోజురోజుకు ఆందోళన గురిచేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఓ సారి మహబూబ్ నగర్, మరోసారి కరీంనగర్, ప్రస్తుతం కామారెడ్డి. గద్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులకు తలనొప్పిగా మారిందని భావించవచ్చు. నిజానికి కామారెడ్డి నుంచి పోటీకి కారణం ఏంటి.? సర్వేలు కేసీఆర్ ఆలోచనలను మార్చాయా? కేసీఆర్ స్కెచ్ వెనుక దాగిన ఉన్న రహస్యం ఏంటి? లెట్స్ వాచ్ స్టోరీ. కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలో దిగేందుకు కారణమేంటి.?గులాబీ బాస్ స్కెచ్ ఏంటి.? సీఎం కేసీఆర్ వ్యూహం వెనుక ఉన్న దాగివున్న రహస్యం ఇదేనా? మహబూబ్ నగర్, కరీంనగర్, ఇప్పుడు కామారెడ్డి జిల్లా మీద సీఎం కేసీఆర్ ఫోకస్ పెట్టడం జరిగింది. కామారెడ్డిలో పోటీ వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రభావం ఉంటుందని విశ్లేషకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు అంచనా వేసుకుంటున్నారు. కామారెడ్డి జిల్లాపై నెగిటివ్ గాకొన్నాళ్ల నుంచి వచ్చిన ప్రచారానికి కేసీఆర్ తెర దించారు. అవును నిజమే అని కామారెడ్డి జిల్లా నుండి ప్రజలు కరాఖండుగా చెప్పేస్తున్నారు. గులాబీ బాస్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. అటు గద్వాల్ ఇటు కామారెడ్డి రెండు నియోజకవర్గాల నుంచి బరిలో ఉండబోతున్నారు. అయితే సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అనేక కారణాలున్నాయంటున్నారు. గతంలో కంటే ఈసారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో వ్యతిరేకత ఉన్నదన్న భావనలో ఉన్నారు. గులాబీ బాస్. సర్వేల ఆధారంగా సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఇదివరకే గంప గోవర్ధన్ కామారెడ్డి నుంచి నాలుగు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. గత కొంత కాలంగా కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా పెరిగిందనీ. గమనించిన గులాబీ బాస్. మరోవైపు ఎక్కడా లేని విధంగా కామారెడ్డి కేంద్రంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వివిధ ప్రజా సమస్యలపై పోరాటం చేశారని ఇది ప్రభుత్వానికి సైతం తలనొప్పి తెచ్చే విదంగా మారింది. కామారెడ్డి టౌన్ ప్లానింగ్ అంశం రచ్చకు దారి తీసిందనీ. దీన్ని బిజెపి, కాంగ్రెస్‌లు అనుకూలంగా మార్చుకోవడం జరిగిందని స్పష్టంగా బిఆర్ఎస్ బాస్ గమనించినట్లు తెలుస్తుంది. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిలు కాస్త పట్టు సాధించాయనీ పక్కనే ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి లైన్ క్లియర్‌గా ఉందని, అటు బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గత ఎన్నికల్లో తక్కువ మెజార్టీ తో గెలిచారనీ ఆ విషయంపై పార్టీ ముఖ్య నాయకులతో కేసీఆర్ బాస్ రహస్యంగా మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక జుక్కల్ లోను పార్టీకి కొంత వ్యతిరేకత ఉందనీ కామారెడ్డి జిల్లాలో ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలపై వచ్చిన వ్యతిరేకతను పూడుస్తాలంటే కచ్చితంగా స్వయంగా సీఎం కేసీఆర్ రంగంలోకి దిగితే కామారెడ్డి జిల్లాలోని 4 నియోజక వర్గాల్లో ప్రభావంతో పాటు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. అదేవిధంగా స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావే కామారెడ్డి నియోజకవర్గ నుంచి పోటీ చేశారని తెలిసిన మరో క్షణం నుంచి ఇటు ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యేలతో పాటు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. దీంతో కామారెడ్డి నియోజకవర్గంలోని సుమారు 18 గ్రామాలు టిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని గ్రామ గ్రామాలు తీర్మానం చేయడం వ్యతిరేక పార్టీ నాయకుల గుండెలో దడ పుట్టు కొస్తున్నట్లు, స్పష్టంగా తెలుస్తుంది. ఈ



గులాబి బాస్ కెసిఆర్ కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేయడం వల్లమరోవైపు ఇటు నిజామాబాద్ జిల్లాకు కూడా బూస్ట్ వస్తుందని పార్టీ నాయకులతో పాటు ప్రజలు భావిస్తున్నారు. ఒకప్పుడు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలా ఉండేదనీ 2014 సంవత్సరంలో బిఆరెస్ పార్టీ నిజామాబాద్ జిల్లాను క్లిన్ స్వీప్ చేసిందనీ, 2018 సంవత్సరంలోనూ అదే రిజల్ట్ రిపీట్ అయ్యింది. అయితే 2018లో అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్నప్పటికీ సీఎం కేసీఆర్ కటౌట్, నాటి ఎంపీ కల్వకుంట్ల కవిత చరిష్మాతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే ఈ సారి సర్వేల్లో గతంలో కంటే అభ్యర్థుల్లో భారీ వ్యత్యాసం కనిపించినట్లు రిపోర్టులు వచ్చాయనీ, ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో 5 నియోజకవర్గాల్లో బిఆరెస్ అభ్యర్థులపై వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మరో వైపు ఇటు జిల్లాలో కొంత బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు పుంజుకున్నాయనీ తెలుస్తుంది. కేసీఆర్ అటు కామారెడ్డిలో పోటీ చేస్తే ఇటు పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాపై కూడా ఎఫెక్ట్ పడుతుందనీ నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తే కచ్చితంగా కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయమని ముందుగానే గ్రామ గ్రామాలలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఓటర్లు ముందుగానే కెసిఆర్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గల్లీ గల్లీ వాడా వాడా గ్రామ గ్రామాలలో అధిక సంఖ్యలో తీర్మానాల వెలువ వ్యతిరేక పార్టీ నాయకులకు ఆందో ళనకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది చేసినా తాను చేసే నియోజక వర్గం పక్కనే ఉన్న నియోజకవర్గాలకుకేసీఆర్ చరిష్మా కలిసి వస్తుందని భావిస్తున్నారు. కామారెడ్డిలో పోటీ చేసేందుకు గులాబీ బాస్ డిసైడ్ అయ్యారన్నది విశ్లేషకుల భావన స్పష్టంగా కనిపిస్తుంది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలో గతంలో పార్లమెంట్ స్థానంలో సొంత కూతురు కల్వకుంట్ల కవిత ఓటమి పాలవటం కూడా ఓ కారణంగా చెప్పుకుంటున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నుంచి కల్వకుంట్ల కవిత బరిలోకి దిగుతుందని కూడా స్పష్టం చేశారు. దీంతో కామారెడ్డి నుంచి కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిస్తే. కవితకు కూడా కలసి వస్తుందన్న భావనలో ఉంది బీఆరెస్ అధిష్టానం. ఎందుకంటే జాతీయ స్థాయిలో టీఆరెస్ పార్టీ బిఆరెస్‌గా మారడంతో జాతీయ స్థాయిలో కేసీఆర్ కు కల్వకుంట్ల కవిత తోడుగా ఉంటుందనీ చెప్పవచ్చు. ఈ ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో బిజెపి, కాంగ్రెస్‌లు బలంగా ఉన్న నేపథ్యంలో కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలోకి దిగేందుకు డిసైడ్ అయ్యారని స్పష్టంగా తెలుస్తోంది. ఏదేమైనా కెసిఆర్ కామారెడ్డి నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటన రావడంతో కెసిఆర్ కు విరుద్ధంగా పోటీ చేసేందుకు వివిధ పార్టీల నాయకులు బరిలో దిగేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ బాస్ తీరువేరు అని, కెసిఆర్ ఏది చేసినా పక్కాగా పకడ్బందీగా చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. ఇక చూడాలి మరి కామారెడ్డి నియోజకవర్గంలో ఎవరెవరు పోటీ చేస్తారో. ఎవరెవరికి ఎన్ని ఓట్లు వస్తాయో వేచి చూడాల్సిందే మరి.

# ఓటర్ల దరఖాస్తులను స్వీకరించిన వెంటనే ఆన్‌లైన్ చేయాలి

- జిల్లా కలెక్టర్ శశాంక్



మహబూబాబాద్, సెప్టెంబర్, 02. (మనం ప్రతినిధి): ఓటర్లు పోలిం గ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు పొందడం కోసం సమర్పించిన దరఖా స్తులను వెంటనే యాప్‌లో ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశిం చారు. శనివారం ఓటుహక్కు దరఖాస్తుల స్వీకరణ కొరకు మండల పరి షత్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఓటు హక్కు కొరకు స్వీకరిస్తున్న దరఖా స్తులను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు.18 సంవత్సరంల ఓటర్లు, దివ్యాం గుల ఓటర్లు, మృతుల ఓటర్లు, 80 సంవత్సరములు దాటిన ఓటర్లపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ఉన్నదా లేదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని తెలియజెప్పాలన్నారు. దరఖాస్తు ఫారంలో స్వీకరించడంతోనే ఈ యాప్‌లో నమోదు చేయాలని, జాప్యం చేయారాదన్నారు. ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు వారం లోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ది వ్యాంగుల ఓటర్లు మార్కింగ్ చేయాలని, నిర్ధారణ చేసుకునేందుకు ది వ్యాంగుల పెన్షనర్ల నివేదిక పరిశీలించుకోవాలన్నారు.సంబంధిత పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యుల ఓటర్లుగా అదే ప్రాంతంలోని మరొక పోలిం గ్ కేంద్రంలో నమోదు చేయాలన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓటర్లు అదే పోలింగ్ కేంద్రానికి 2కి.మీ.పరిధిలోపు ఉండాలన్నారు. ఓటు హక్కు నమోదు కాకుండా ఎవరూ ఉండరాదని పోలింగ్ కేంద్రం వారీగా ఇంటింటికి వెళ్లి పరిశీలించుకోవాలన్నారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ ఇమ్మనియేల్, రెవెన్యూ సిబ్బంది అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం




బోధన్. సెప్టెంబర్ 02. (మనం న్యూస్): చదువు ఒక్కటే మనిషిని సమాజంలో ఉన్నత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని విజయ సాయి కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు అన్నారు. శనివారం విజయ సాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన మోటివేషనల్ స్పీకర్ కృష్ణ రెడ్డి ద్వారా మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. నిజాయితీగా కష్టపడి చదివితే ముఖ్యంగా ఆడపిల్లల విషయానికొస్తే వారు ఎవరిపై ఆధారపడకుండా స్వతహాగా ఉన్నత శిఖరాలను అవలీలగా అధిరోహించవచ్చని మోటివేషనల్ స్పీకర్ కృష్ణారెడ్డి అన్నారు.చదువును కష్టంగా కాకుండా ఇష్టమైన అంశంగా ఎలా మలుచుకోవాలో కొన్ని టెక్నిక్‌ల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు. కలలు కనడమే కాదు వాటిని సాకారంచేసుకునేందుకు తీవ్రమైన కృషి కూడ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బారావు, శ్రీవిద్య కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతరాంపురం పాఠశాలలో ఎస్జీఎఫ్ మరిపెడ జోనల్ స్థాయి సమావేశం



మరిపెడ, సెప్టెంబరు 02, (మనం న్యూస్): స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సీతరాంపురంలో జరిగిన 67వ, ఎస్జీఎఫ్ మరిపెడ జోనల్ స్థాయి సమావేశం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీఎస్వీఎన్ మాధవి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి మూడు మండలాలు మరిపెడ, చిన్నగూడూర్, నర్సింహుల పేట నుండి వ్యాయమ విద్యా ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు డీఎస్ శంకర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా సెప్టెంబర్ 20వ తేదీలోపు మరిపెడ్ జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను నిర్వహించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ క్రీడల్లో మూడు మండలాల నుంచి సుమారుగా 450 మంది క్రీడాకారులు 17 సంవల లోపు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ బాయ్స్, బాలికలు, అదే విధంగా 14 సంవల లూపు కవడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ లో బాలురు, బాలికలు పాల్గొంటారు. ఈ క్రీడలలో జోన్ లో 2 రోజులు నిర్వహించుకోవడం జరుగుతుందను తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా వ్యాయయ విద్యా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తూనం పుష్పాలీలా, తులసి పద్మావతి, శ్రీనివాస్, రాజాకుమారి, వెంకటరెడ్డి, రవీందర్, మల్లయ్య, రాంబాబు, వెంకన్న, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 100శాతం ఓటరు నమోదు జరిపించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




నిజామాబాద్, సెప్టెంబర్ 02, (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారం రోజుల పాటు ప్రతి నివాస ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ, ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ శనివారం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టీ.ఐలో గల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. బీ.ఎల్.ఓలు,ఎన్నికల అధికారులు అందుబాటులో ఉన్నారా ? అని ఆరా తీసిన కలెక్టర్, అన్ని నియోజకవర్గాల పరిధిలో హాజరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు, వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని హితవు పలికారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని అన్నారు. కాగా, ప్రత్యేక శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రజ లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

# జగనన్న లేఔట్లలో ఆర్చీలు, గృహ నిర్మాణాలు నిర్దేశిత గడువులోపు పూర్తి కావాలి

- ఈ క్రాప్ బుకింగ్‌తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలతో పాటు ఆర్చీలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు లక్ష్యం మేరకు నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, 4జి టవర్స్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, జగనన్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, మిల్లెట్ ప్రోత్సాహకం, జగనన్న పాల వెల్లువ, పశు సంవర్ధక





శాఖ, పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కింద ప్రాధాన్యతా భవనాల పురోగతి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సిఎస్‌విసి అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సాగు చేసిన పంటలకు ఈ నెల 15 లోపు ఈ క్రాఫ్ బుకింగ్ తో పాటు ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. జగనన్న లేఔట్లలో లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు ఆర్చీల నిర్మాణాలు పూర్తి కావాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు కూడ నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే గ్రామాల్లో నిర్దేశించబడిన లక్ష్యాలను క్షేత్ర స్థాయి గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్, తహసీల్దార్ లాగిన్, ఫైనల్ ఆర్ ఓ ఆర్, రాళ్ళు నాటే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా అధికారులు పని చేయాలని సూచించారు. స్పందన అర్జీలను, జగనన్నకు చెబుదాం రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఏలో వెళ్లకుండా నాణ్యతగా, అర్జీదారుని సంతప్తి మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## గురుకులం కోఆర్డినేటర్‌గా డాక్టర్.శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



కర్నూలు, సెప్టెంబర్ 02, మనం న్యూస్ : కర్నూలు ,నంద్యాల జిల్లాలకు ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకులం విద్యాసంస్థల కో ఆర్డినేటర్‌గా డాక్టర్ ఐ. శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల శ్రీదేవి బదిలీపై తూర్పు గోదావరికి వెళ్లారు, అయితే ఐదు నెలల అనంతరం తిరిగి కర్నూలు నంద్యాల జిల్లాకే పోస్టింగ్ ప్రిన్సిపల్ సెక్రటేరియట్ ఆర్డర్స్ జారీ చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



నందికొట్కూరు, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామంలో శనివారం టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జయసూర్య ఆధ్వర్యంలో రైతులు సబ్ స్టేషన్ ముట్టడి చేశారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ పగటి పూట తొమ్మిది గంటల కరెంటు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బావుల కింద బోర్ల కింద వేసిన పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు పగటిపూట తొమ్మిది గంటల్లో కరెంటు ఇచ్చేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, తెలుగు యువత ప్రభు కుమార్, సిపిఎం రైతు సంఘం నాయకులు రాజు, వెంకటేశ్వర్లు, రంగస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



బేతంచర్ల, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : వైసీపీ మండల కన్వీనర్ మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి కుమారుడు లోకేశ్వర్ రెడ్డి వివాహ ముహూర్తానికి సిహెచ్ లక్ష్మిరెడ్డి గృహం కి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనగర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు బిజ్జం పార్థసారధి రెడ్డి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని టి.టి.డి కల్యాణ మండపంలో పైపాలెం కష్ణమూర్తి గారి కుమారుడి వివాహ వేడుకల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే సాయిబాబ దేవాలయ కల్యాణ మండపం నందు రమణ గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు అనంతరం కొనిదేల గ్రామంలో వి.ఆర్.ఓ వేంకటేశ్వర్లు కుమార్తె రిసెప్షన్‌లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ తో పాటు శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, కౌన్సిలర్ లు అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, లాలు ప్రసాద్, చింతా విజయ్ కుమార్, బాండ్స్ శ్రీను, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నరేష్, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం ఉద్యోగులకు శుభవార్త చెప్పిన పీఠాధిపతులు

మంత్రాలయం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : రాఘవేంద్రస్వామి మఠంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు శుభవార్త చెప్పారు. శనివారం రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం సందర్భంగా రథోత్సవం నుంచి మాట్లాడారు. శ్రీ మఠంలో పనిచేస్తున్న పర్మినెంటు ఉద్యోగులకు 5.5 శాతం డిఏ పెంచుతున్నామని, కాంట్రాక్టు ఉద్యోగులకు ఇప్పుడు ఇస్తున్న జీతాల పై అదనంగా మరో 2 వేల రూపాయలు, శ్రీ మఠం నిర్వహణలో ఉన్న శ్రీ పరిమళ విద్యానికేతన్ ఉద్యోగులకు అదనంగా 5 వందల రూపాయలు పెంచి ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. శ్రీ మఠం అభివద్ధిలో సహకరిస్తున్న శ్రీ మఠం సిబ్బందిని అభినందించారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో ప్రపంచ దేశాలలో భారతదేశం కీర్తి పతాకాన్ని ఎగరవేసిందని పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శాస్త్రవేత్తలకు అభినందించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శ్రీ మఠానికి సహయ సహకారాలు అందిస్తున్నారని, అలాగే ఇతర పార్టీ నాయకులు, రాఘవేంద్రస్వామి భక్తులని తెలిపారు. ఆరాధనోత్సవాలు ధిగ్విజయంగా జరగడం తో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులకు, శ్రీ మఠం సిబ్బంది ఆశీస్సులు అందించారు.

## ఇరిగేషన్ బోర్డు, వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించండి

- పంటల ఈ క్రాప్ త్వరితగతిన పూర్తి చేయాలి
- జగనన్న పాల వెల్లువ కొరకు రైతులకు రుణాలు ఇప్పించండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబరు 02, మనం న్యూస్: జిల్లా స్థాయిలో నీటి ఎద్దడి సమస్యలను అధిగమించేందుకు గాను ఇరిగేషన్ బోర్డు సమావేశాలు, వ్యవసాయ సలహాల మండలి సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. శనివారం విజయవాడ నుండి వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున జిల్లా స్థాయిలో ఇరిగేషన్ బోర్డు, వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలని, జగనన్న పాల వెల్లువ కొరకు రుణాలు ఇప్పించాలని, చిరుధాన్యాల సాగు పెంచాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల 25.3% తక్కువ వర్షపాతం నమోదైనది దీనివల్ల రాష్ట్రంలో 43% నీటి లభ్యత మాత్రమే ఉందని, భూగర్భ జలాలు దాదాపు రెండు మీటర్లు క్రిందికి వెళ్ళినది. కావున ఖరీఫ్‌లో ఉన్న పంటలను రక్షించుకోవాలి, దానికి కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించారు. ''వారబంది'' (ఆన్/ఆఫ్) పద్ధతిద్వారా కాలువలోని నీటిని అవసరమైనప్పుడు మాత్రమే వదులుకొని తరువాత వెంటనే కాల్వ గేట్లు మూసివేసే పద్ధతిని పాటించాలని ఆదేశించారు. 26 జిల్లాల కలెక్టర్లు వెంటనే వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించుకోవాలని దాని ప్రకారం నీటిని పొదుపుగా వాడుకునే విషయాలు రైతులకు వివరించి తక్కువ నీటిని అవసరమయ్యే పంటలను ప్రోత్సహించాలని ఆదేశించినారు. ఈ-క్రాప్ బుకింగ్ ఈనెల 30 తారీఖు లోపల పూర్తి చేయాలని, ఇప్పటివరకు నెమ్మదిగా జరుగుతున్న దాన్ని వెంటనే వేగంపెంచి రైతులకు ఇన్సూరెన్స్ మరియు ఇతర లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రాష్ట్ర ప్రభుత్వము వాతావరణ భీమా మీద ఆధారపడి భీమా పద్ధతిని అవలంబించడం వల్ల రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కొరకు ఈ-కేవైసీ, రైతు భరోసా కు కావలసిన చర్యలు తీసుకుని రైతులకు మేలు చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. వాతావరణము సరిగా లేనందున ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల కరెంటు వాడకం పెరిగిందన్నారు. కావున కరెంటు సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రీసర్వేలో భాగంగా ఫీల్డ్ పి.ఓ.ఎల్.ఆర్ మరియు సాదా బైనామా సెప్టెంబర్ లోనే పూర్తి చేసుకోవాలని ఆదేశించినారు. ఫైనల్ ఆర్.ఓ.ఆర్ అయిపోయిన వెంటనే కరెక్షన్స్ చేసుకుని భూమి హక్కు పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 2500 గ్రామాలు మూడో విడత రీసర్వేకి లక్ష్యం గా పెట్టుకున్నట్టు తెలిపారు. బి.ఎస్.ఎన్.ఎల్ టవర్ల నిమిత్తం వారికి 97.7% భూములు అందజేయడం జరిగిందని, మార్కెటింగ్ ఫెడరేషన్ గోదాములకు కావలసిన భూములు సేకరించడం మరియు గుర్తించడం జరిగిందని, ఈ భూములకు కావలసిన ధనం సిద్ధంగా ఉందని తెలిపారు. పెట్రోల్ పంపులు మరియు జన ఔషధీ కేంద్రాల కు ఇవ్వవలసిన అనుమతులు వెంటనే ఇవ్వవలసిందిగా ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ కొరకు రుణ సదుపాయం వెంటనే డిస్ట్రిక్ట్‌కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారి ద్వారా దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు రైతులకు ఇప్పించాలని ఆదేశించి నారు. రాష్ట్రంలో చిరుధాన్యాల సాగు విస్తీర్ణము మరియు వినియోగము పెంచాలని ఆదేశించినారు. ఆగస్టు నెల నుండి 8 జిల్లాలలో రాగి మరియు జొన్నలు విత్తుకోవడానికి సరఫరా చేయడమైందని తెలిపారు. హౌసింగ్ కు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమన్వయంతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పూర్తైన నాటికి పెయింటింగ్, నీరు, విద్యుత్ సదుపాయం, ఇంటర్నల్, అప్రోచ్ రోడ్స్, ఆర్చేస్ పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. లేఅవుట్ లో పెండింగ్ లో ఉన్న మ్యాజిక్ సోక్ పిట్స్, ఆర్చిలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆప్షన్-3 పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ సెప్టెంబరు 15వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు గాను అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి వచ్చిన అర్జీలను అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన ప్రతి ఒక్క కేసును ఓపెన్ చేసి చూడడంతో పాటు, సంతప్తి చెందని అర్జీదారులకు ఇచ్చిన ఎండార్స్మెంట్ సరైన విధంగా ఇచ్చారా లేదా కూడా జిల్లా కలెక్టర్ల ఆడిట్ టీమ్ తనిఖీ చేసేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు రమాకాంత్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, సిపిఓ అప్పలకొండ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జి పిడి సిద్ధలింగ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న నాయకులు



మంత్రాలయం, సెప్టెంబర్ 2, (మనం న్యూస్) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా, శనివారం ఉత్తరారాధన వేడుకలు పురస్కరించుకుని, వైసీపీ నేత, సింగిల్ విండో చైర్మన్ వై. ప్రదీప్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, మాధవరం రాఘవేంద్ర రెడ్డి వేరు వేరుగా నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు వసంతోత్సవంలో పాల్గొని, మహా రథోత్సవంపై ఆశీనులైన శ్రీ ప్రహ్లాద రాయలకు రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి రథానికి లాగారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వివిధ వైకాపా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ఆర్



గోనెగండ్ల, సెప్టెంబర్ 02, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలో వైసీపీ పార్టీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు టి బందేనవాజ్ ఆధ్వర్యంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీపీ కార్యాలయం నుండి వైయస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ముందుగా స్వర్గీయ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల యూత్ అధ్యక్షులు బందే నవాజ్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. చిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహా నేత,జలయజ్ఞ దాత, తన ప్రస్థానంలో తెలుగు ప్రజల శ్రేయస్సు అభివద్ధికొరకు నిరంతరం సేవ చేసిన ప్రజానాయకుడు అని అన్నారు.ఆరోగ్య శ్రీ,108,104 ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులకు దూరం చేసిన ఆరోగ్య దాత అని,ఉచిత విద్యుత్ ను ఇచ్చి రైతుల గుండెల్లో రైతు బాంధవుడుగా నిలిచాడన్నారు. రెండురూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పెదప్రజల గుండెల్లో దేవుడు గా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నదీముల్లా,బి. ఉస్మాన్, మాజీ మండల కన్వీనర్ గోవిందు, మలాంగ్, కాంట్రాక్టర్ కౌలుట్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- హాజరైన పాఠశాల చైర్మన్ నిర్మల కెనడి



నందికొట్కూరు టౌన్, ఆగస్టు 2, (మనం న్యూస్) : నంది కొట్కూరు పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో ముంద స్తు కష్ణాష్టమి వేడుకలు పాఠశాల చైర్మన్ నిర్మల కెనడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవర ణంలో చిన్నారులతో కష్ణుడు గోపికల వేషధారణలతో అలంకరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకష్ణుడు గోపికల వేషధారణలో అందరిని అలరింపజేసి ఆకట్టుకోవడంతో విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో రాణించండి

- ఎమ్మెల్సీ బీ.టీ. నాయుడు




కర్నూలు, స్పోర్ట్స్, సెప్టెంబర్ 02, మనం న్యూస్ న్యూస్: : నిత్యం యోగ సాధన చేయాలని యోగాతో నిత్య యవ్వనంగా కనబడతారని యోగ ద్వారా విద్య , ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని జిల్లా యోగాసన ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ, బీ.టీ.నాయుడు క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. అనంతరం యోగ మన దినచర్యలో భాగం కావాలని తెలిపారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. మరో అతిథిగా కోడుమూరు నియోజకవర్గం టి.డి.పి. ఇన్చార్జ్ ఆకె పోగు ప్రభాకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని పేద క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి యోగాసన పోటీలకు 180 మంది హాజరయ్యారని జిల్లాలో యోగ కార్యక్రమాలు అభివద్ధి పరచడానికి ప్రస్తుతం విస్తతంగా కషి చేస్తామని తెలియజేస్తూ తాము కేంద్ర ప్రభుత్వ క్రీడ మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన నేషనల్ యోగాసనా ఫెడరేషన్ వారికి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్లో యోగాసనా అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి అనుబంధంగా కర్నూలు జిల్లాలో తమ పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఎంపికలకు రాష్ట్ర యోగాసనా అసోసియేషన్ నుంచి పరిశీలకులుగా బాలసుబ్రమణ్యం హాజరై క్రీడాకారులను అభినందిస్తూ ఈ సందర్భంగా యోగా అభివద్ధికి విశేషంగా కషిచేసిన జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ధీరేష్ గౌడ్, ఉపేందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ కళ్యాణ్, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న వ్యాయామ ఉపాధ్యాయులు సుప్రియ, గీత ,రాజేశ్వరి, మల్లికార్జున, కిరణ్, ఈశ్వర్, నాగన్న, నాగరాజు, లోకేష్, వజ్ర రాజు హేమచంద్రుక తదితరులు పాల్గొన్నారు.

## పోలూరు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



బేతంచర్ల, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : మండల టిడిపి సీనియర్ నాయకులు పోలూరు అయ్యప్ప రెడ్డి కుమారుడు టిడిపి నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి పోలూరు పద్మావత మ్మ కుమారుడు చైతన్య శ్వేత వివాహం పట్టణంలో సాయిబాబా మండ పంలో వివాహ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డి బుగ్గన ప్రసన్నలక్ష్మి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సోమిశెట్టి వెంకటేష్ బిజ్జం పార్థుడు టీజీ భరత్ మీనాక్షి నాయుడు కే ఈ ప్రతాప్ కే ఈ శ్యాంబాబు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి కాటసాని నర సింహారెడ్డి కాటసాని తిరుపాలు రెడ్డి ఫరూక్ తిక్క రెడ్డి భూమా జగత్ వి ఖ్యాత రెడ్డి తుగ్గిలి నాగిరెడ్డి అయ్యప్ప కుమారులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి పోలూరు రాఘవ రెడ్డి పట్టణంలో ప్రముఖులు టిడిపి నాయకులు వివా హ వేడుకల్లో పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం




న్యూఢిల్లీ: యావత్ దేశం భారత్– పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ మత్తులో తేలుతుంటే.. భారత హాకీ జట్టు సంచలన విజయం సాధించింది. పురుషుల హాకీ ఫైవ్స్ ఆసియాకప్ 2023 టైటిల్ను సొంతం చేసుకుంది. ఫైనల్లో దాయాదీ పాకిస్థాన్ను చిత్తు చేసి మరీ ఈ విజయాన్నందుకుంది. శనివారం హోరాహోరీగా సాగిన ఈ ఫైనల్లో భారత్ 6–4 తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. నిర్ణీత సమయంలోపు ఇరు జట్లు 4–4తో సమంగా నిలవడంతో ఈ మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా నిర్ణయించారు. షూటౌట్లో భారత్ రెండో గోల్స్ చేయగా.. పాకిస్థాన్ ఒక్క గోల్ కూడా నమోదు చేయలేదు. తమ అవకాశాలను చేజార్చుకుంది. భారత గోల్ కీపర్ సమర్థవంతంగా అడ్డుకొని భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. షూటౌట్లో భారత ప్లేయర్లు మనిందర్ సింగ్, గుర్జోత్ సింగ్ గోల్స్ నమోదు చేశారు. మ్యాచ్ ఆరంభం నుంచి జోరు కనబర్చిన పాకిస్థాన్.. భారత ఆటగాళ్లకు పరీక్షగా నిలిచింది. ఇరు జట్ల ఆటగాళ్లు గోల్స్ కోసం హోరాహోరీగా తలపడ్డారు. పాకిస్థాన్ గోల్ పోస్టోకి పదే పదే దూసుకెళ్లిన భారత్తే వారిపై ఒత్తిడి తెచ్చింది. కానీ పాకిస్థాన్ ఎదురుదాడికి దిగి వరుస గోల్స్ సాధించింది. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి 3–2తో ఆధిక్యంలో నిలిచిన పాకిస్థాన్ సునాయసంగా గెలిచేలా కనిపించింది. కానీ సెకండాఫ్లో భారత ప్లేయర్ మహమ్మద్ రహీల్ వరుసగా రెండు గోల్స్ నమోదు చేసి స్కోర్లు సమం చేశాడు. భారత్ తరఫున సింగ్ జుగ్రాజ్(7వ నిమిషం), సింగ్ మనిందర్(10వ నిమిషం), రహీల్ మహమ్మద్ (19వ నిమిషం, 26వ నిమిషం)గోల్స్ నమోదు చేశారు. పాకిస్థాన్ తరఫున అబ్దుల్ రెహ్మాన్(5వ నిమిషం), రాణా అబ్దుల్(13వ నిమిషం), హయత్ జికిరియా(14వ నిమిషం), లియాకత్ అర్షద్(19వ నిమిషం) గోల్స్ కొట్టారు.

# భారత్, పాక్ మధ్య మ్యాచ్ రద్దు..



## చెరో పాయింట్ కేటాయింపు

శ్రీలంకలో జరుగుతున్న ఆసియా కప్ టోర్నీలో భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. దీంతో రెండు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. తొలుత టాస్ గెలుచుకున్న టీం ఇండియా సారథి రోహిత్ శర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్ శర్మ 11, విరాట్ కోహ్లీ 4, శ్రేయస్ అయ్యర్ 14, శుభ్‌మన్ గిల్ 10 పరుగులకే ఔటయ్యారు. 25 ఓవర్లు ముగిసే సమయానికి టీం ఇండియా నాలుగు వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. 66 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోవడంతో టీం పరిస్థితి నిలకడగా ఆడుతూ చక్కదిద్దే బాధ్యతను ఇషాన్ కిషాన్, హార్దిక్ పాండ్యా చేపట్టారు. షాదాబ్ ఖాన్ వేసిన 29వ ఓవర్ రెండో బంతికి సింగిల్ తీయడంతో ఇషాన్ కిషాన్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 54 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతకు ముందు సెంచరీ దిశగా దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్న ఇషాన్ కిషాన్.. పాక్ బౌలర్ హారిస్ రవూఫ్ వేసిన 38వ ఓవర్ మూడో బంతిని భారీ షాట్ కొట్టడంతో బాబర్ ఆజామ్ కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో టీం ఇండియా ఐదో వికెట్ కోల్పోయింది. 38 ఓవర్లు ముగిసే సమయానికి టీం ఇండియా ఐదు వికెట్లు కోల్పోయి 204 పరుగులు చేసింది. ఇషాన్ కిషాన్ ఔటైన తర్వాత దూకుడుగా ఆడుతూ స్కోర్ పెంచిన హార్దిక్ పాండ్యా.. షాహీన్ అఫ్రిది వేసిన 44వ ఓవర్ తొలి బంతికి అఘా సల్మాన్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. ఆపై రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ వెంట వెంటనే ఔట్ కావడంతో టీం ఇండియా కష్టాల్లో చిక్కుకుంది. 44వ ఓవర్ లో హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా ఔటయ్యారు. 45వ ఓవర్ లో శార్దూల్ ఠాకూర్, 49వ ఓవర్ లో కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఔటవ్వడంతో టీం ఇండియా బ్యాటింగ్ ముగిసింది. తర్వాత పాకిస్థాన్ బ్యాటింగ్‌కి దిగడానికి ముందే మళ్లీ వర్షం కురుస్తుండటంతో మ్యాచ్ తొలుత వాయిదా వేశారు. ఎంతకీ వరుణుడు తెరిపి ఇవ్వక పోవడంతో రెండు జట్ల మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

# ఇషాన్ కిషన్ ఇస్మార్ట్ ఇన్నింగ్స్..

## ధోనీ రికార్డు బద్దలు!



టీమిండియా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్ జరిగిన మ్యాచ్లో అసాధారణ బ్యాటింగ్ చెలరేగిన ఇషాన్ కిషన్(81 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 82).. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డు బద్దలు కొట్టాడు. ఆసియాకప్ చరిత్రలో పాకిస్థాన్ అత్యధిక పరుగులు చేసిన భారత వికెట్ కీపర్గా ఇషాన్ కిషన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో ధోనీని అధిగమించాడు. 2008 ఆసియాకప్లో పాకిస్థాన్‌పై ధోనీ 76 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే టాప్లో ఉండగా ఇషన్ కిషన్ అధిగమించాడు. ఈ జాబితాలో ఇషాన్ కిషన్(82), ధోనీ(76), ఎస్సీ ఖన్నా(56) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఆసియాకప్ చరిత్రలో ఓ వికెట్ కీపర్ 50 ప్లస్ రన్స్ చేయడం ఇది నాలుగోసారి మాత్రమే. ఇక వన్డే ఫార్మాట్లో ఇషాన్ కిషాన్కు ఇది వరుసగా నాలుగో హాఫ్ సెంచరీ. భారత్ తరపున ఈ ఘనత సాధించిన రెండో భారత వికెట్ కీపర్గా ఇషాన్ కిషన్ గుర్తింపు పొందాడు. పాకిస్థాన్తో తొలి ఇన్నింగ్స్లో 50 ప్లస్ రన్స్ చేసిన రెండో భారత లెఫ్టాండర్గా నిలిచాడు. భారత్ తరపున వరుసగా నాలుగు హాఫ్ సెంచరీలు బాదిన దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, శ్రేయస్ అయ్యర్, సురేశ్ రైనా, మహమ్మద్ అజారుద్దీన్ల సరసన ఇషాన్ కిషన్ నిలిచాడు. ఈ మ్యాచ్లో 66 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన భారత జట్టును.. ఇషాన్ కిషన్ సూపర్ బ్యాటింగ్తో ఆదుకున్నాడు. హార్దిక్ పాండ్యా(90 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సో 87)తో కలిసి ఐదో వికెట్కు 138 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని అందించాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 48.5 ఓవర్లలో 266 పరుగులకు కుప్పకూలింది. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది నాలుగు వికెట్లు తీయగా.. హ్యారీస్ రౌఫ్, నసీమ్ షా మూడేసి వికెట్లు తీసారు. వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో కలిసి మెచ్యూర్గా బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్.. తనదైన షాట్లతో పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో 54 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్ సాయంతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం సెంచరీ దిశగా సాగిన అతని ఇన్నింగ్స్కు హ్యారీస్ రౌఫ్ బ్రేక్ వేసాడు. ఊరించే బౌన్సర్‌తో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.




మనం సినిమా
manamcinema

# నా కల నెరవేరిన రోజది

## విశాల్‌పై అభినయ ఆసక్తికర వ్యాఖ్యలు



కోలీవుడ్ నటుడు విశాల్ ను ఉద్దేశిస్తూ నటి అభినయ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాల్ కు తాను వీరాభిమానిని అని అన్నారు. 'ప్రేమ చదరంగం' నుంచి ఆయన్ని ఇష్ట పడుతున్నానని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అభినయ తెలి పారు. అనంతరం విశాల్తో తన పెళ్లి జరగనుందంటూ వస్తోన్న వార్తల పైనా ఆమె స్పందించారు. ''చిన్నప్పటి నుంచి నాకు రజనీకాంత్ అంటే అభిమానం. ఆ తర్వాత నేను అంతలా అభిమా నించింది విశాల్నే. విశాల్ నటించిన తొలి చిత్రం 'ప్రేమ చదరంగం' చూసి ఆయనకు వీరాభిమానిని అయ్యా. జీవితంలో ఒక్కసారైనా ఆయన్ని కలవాలనుకునేదాన్ని. ఆయన నటించిన 'పూజ'లో నేనూ యాక్ట్ చేశా. కాకపోతే, ఆయన్ని కలవ డానికి వీలు పడలేదు. 'మార్క్ ఆంటోనీ'లో ఆయన తో మరోసారి కలిసి వర్క్ చేసే అవకాశం వచ్చింది. ఇందులో నేను ఆయన భార్యగా కనిపించనున్నాను. ఆ సినిమా షూట్లోనే ఫస్ట్ టైమ్ ఆయన్ని కలిశా. నా కల నెరవేరిన రోజది. ఎంతో సంతోషంగా అనిపించింది'' ''విశాల్ను కలవక ముందు వరకూ ఆయనకు కోపం ఎక్కువ అనుకునేదాన్ని. కానీ ఆయన్ని కలిసిన తర్వాత మంచి వ్యక్తి అని అర్థమైంది. ఎదుటి వ్యక్తులకు ఎప్పుడూ సాయం చేస్తూనే ఉంటారు. అందరినీ ఒకేలా చూస్తారు. విశాల్కు నాకూ వివాహం అంటూ ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అందులో నిజం లేదు. చాలామంది మేమిద్దరం రిలేషన్లో ఉన్నామని మాట్లాడుకుంటున్నారు. అది అంతా అవాస్తవం మాత్రమే'' అని ఆమె తెలిపారు.

# అందాలతో రాశి ఖన్నా స్టన్నింగ్ ఫొటోస్

టాలీవుడ్‌లో హీరోయిన్ రాశి ఖన్నా ఎన్నో చిత్రాలలో నటించి మంచి విజయాలను అందుకుంది.. ఊహలు గుసగుసలాడే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైన రాశి ఖన్నా ఇటీవలే ఈమెకు అంతగా కలిసి రాలేదని చెప్పవచ్చు.. ఇప్పటికి ట్రెండ్‌కు తగ్గట్టుగా పలు సినిమాలలో నటించడమే కాకుండా తన అంద చందాలతో మెప్పిస్తూనే ఉంటుంది ఈ ముద్దు గుమ్మ.. ఈమె కెరియర్‌లో తొలిప్రేమ, బెంగాల్ టైగర్, సుప్రీం, ప్రతిరోజు పండగ తదితర చిత్రాలలో నటించి మంచి క్రేజ్ అందుకుంది. రాశి ఖన్నా తన అందంతో యువతను ఆకట్టు కున్న ఈ ముద్దుగుమ్మ కళ్ళు చెదిరే అందాలతో పలు రకాల ఫోటో లకు ఫోజులు ఇచ్చింది.. గ్లోబుల్ స్పా మాక్సిన్ కోసం రాశి ఖన్నా చేసిన ఫోటోషూట్లు అందరిని ఆకట్టుకునే విధంగా కనిపిస్తున్నాయి. ఉబికి వస్తున్న తన అందాలతో ఈ ముద్దుగుమ్మ ఇచ్చిన ఫోటోలు కుర్రకారులను ఉక్కిరిబిక్కిరి అయ్యేలా చేస్తున్నాయి. ఈ రోజుల్లో కూడా ఇంత హాట్‌గా రాశి ఖన్నా కనిపిస్తూ ఉండడంతో పలువురు నేటిజెన్లు సైతం కొన్ని రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఈ డ్రెస్సులో బార్బీ బొమ్మల కనిపిస్తోంది రాశి ఖన్నా. గ్లామర్ పరంగా తిరుగులేని అటువంటి విజయాలను అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవలే పక్కా కమర్షియల్, థాంక్యూ వంటి సిని మాలలో నటించి డిజాస్టర్‌గా మిగిలింది. రాశి ఖన్నా తమిళంలో కొన్ని చిత్రాలలో నటిస్తోంది సరికొత్త హీరోయిన్ల హవా కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ అమ్మడికి కూడా పోటీ తప్పడం లేదు.. ఫోర్జి అనే వెబ్ సిరీస్‌లో భాగంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ముద్దుగుమ్మ ఇలాంటి ఫోటోలతో ఫోజులు ఇచ్చింది.

# మూడు భాషల్లో ఓజి పాన్ ఇండియా రిలీజ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అయితే ఇప్పుడు మంచి హైప్‌లో ఉన్నారని చెప్పాలి. పవన్ నటిస్తున్న క్రేజీ యాక్షన్ థ్రిల్లర్ రైడ్ చిత్రం ఓజి నుంచి అవైటెడ్ గ్లింప్స్ ఇప్పుడు రిలీజ్‌కి రాగా దీనితో అయితే ఫ్యాన్స్‌కి తమ హీరోని ఎలా చూడాలి అనుకుంటున్నారో మళ్ళీ ఇన్నాళ్ళకి చూసినట్టు అయ్యింది. దీనితో ఈ చిత్రంపై అంచనాలు కూడా మరింత స్థాయిలోకి వెళ్లిపోయాయి. అయితే ఈ అవైటెడ్ సినిమా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ఉంటుందా అనేది మొదటి నుంచి ప్రశ్న కాగా ఇప్పుడు దీనికి అయితే సమాధానం దొరికేసింది. ఈ చిత్రం పాన్ ఇండియా రిలీజ్‌ని అయితే మేకర్స్ కన్ఫర్మ్ చేసేసారు. మరి ఈ సినిమా మొత్తం మూడు భాషల్లో మాత్రం రిలీజ్ ఉన్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. తెలుగు సహా తమిళ్ మరియు హిందీ భాషల్లో అయితే ఓజి బ్లాస్ట్ ఉంటుంది అని ఈ గ్లింప్స్‌తో అయితే కన్ఫర్మ్ అయ్యింది. మరి గ్లింప్స్ స్టార్టింగ్‌లోనే ఈ మూడు భాషల్ని మెన్షన్ చేయడం చూడవచ్చు. సో ఓజి పాన్ ఇండియా రిలీజ్ కన్ఫర్మ్ అయ్యింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.